విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 15-02-2025 | సంపుటి : 11 | సంచిక : 38 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

**ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు**

**అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు**

**అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది**

**ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ**



వాషింగ్టన్,ఫిబ్రవరి14: అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి.

# రాజకీయ ముసుగులో నేరస్థుల రాక

**ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం**

**పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**




అమరావతి,ఫిబ్రవరి14: నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపైనే దృష్టి

**ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదు**

**మరోమారు స్పష్టం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ**



ఒంగోలు,ఫిబ్రవరి14: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మరోమారు స్పష్టం చేశారు. దీనిని పునరుద్ధరించేందుకే నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ. 11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. గత వైకాపా ప్రభుత్వం సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ క్రమంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇకపై ప్లాంట్ ప్రైవేటీకరణ అన్నది ఉండదని అన్నారు.

# రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు




ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందని మున్సిపల్, పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ తెలిపారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపంచంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తో పాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాల్సి ఉందన్నారు. అమరావతి, ఫిబ్రవరి 14: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఎలివేట్ చేయడానికి అవసరమైన బ్రాండ్ అంబాసిడర్లను వివిధ దశల్లో నియమించాలని నిర్ణయించినట్లు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్లను ఎంగేజ్ చేసుకొనేందుకు సంబంధించిన నియమ నిబంధనలను ఆయన అమరావతిలో విడుదల చేశారు. అందుకు సంబంధించిన జీవో 107ను జారీ చేశారు. అనంతరం ఏపి మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపంచంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తోపాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాలని చెప్పారు. ఇక అమరావతి బ్రాండ్ అంబాసిడర్లుగా నామినేషన్లను సిఎం చంద్రబాబు నాయుడు, సిఎం కార్యాలయం ద్వారా ఎంపిక జరుగుతోందని వివరించారు. అయితే అమరావతికి అంబాసిడర్‌గా ఎంపికైన వారికి ఏడాది పాటు టర్మ్‌గా నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా.. ఏపీసీఆర్డీఏ, అమరావతిల ఇమేజ్‌ను పెంచేలా బ్రాండ్ అంబాసిడర్ల పాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు.

# నూతన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నియామకం..

**17న సెలక్షన్ కమిటీ భేటీ..!**

న్యూఢిల్లీ: నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ ను నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సీఈసీని ఖరారు చేయనుంది. ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలెక్షన్ కమిటీలో ప్రధానితోపాటు




కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ కొత్త సీఈసీ పేరును ఖరారు చేయనుంది. సీఈసీ హోదాలో రాజీవ్ కుమార్ చివరగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్రపతి ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికలు కూడా రాజీవ్ కుమార్ నేతృత్వంలోనే జరిగాయి. కొత్తగా ఎంపికయ్యే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఏడాది చివరన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# చేసిన తప్పులకు శిక్ష అనుభవిచాల్సిందే

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టుపై మంత్రుల వ్యాఖ్య**

అమరావతి,ఫిబ్రవరి14: చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రి సవిత,హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తున్న భువనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భువనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంబంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పొందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకోని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహిళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు.

# 19 లేదా 20న ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఈ నెల 19న లేదా 20న ఉంటుందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) వర్గాలు సూచించాయి. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు క్రితం వారం విడుదలైన విషయం విదితమే. బిజెపి గెలిచినా ముఖ్యమంత్రి ఎవరు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఫ్రాన్స్, అమెరికా దేశాల పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోడీ భారత్‌కు తిరుగు పయనం అయ్యారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో (17, 18 తేదీల్లో) బిజెపి శాసనసభ పక్షం సభ్యులు సమావేశం కానున్నారని తెలుస్తోంది. ఈ భేటీకి ప్రధాని



మోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహా పలువురు కీలక నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశం అనంతరం కొత్త ముఖ్యమంత్రి ఎవరు అనేది స్పష్టం కానున్నది. 15 మందితోస్వల్ప జాబితాఎన్నికల్లో గెలిచిన 48 మంది ఎంఎల్ఎలలో 15 మందితో బిజెపి అధిష్ఠానం ఒక జాబితా రూపొందించింది. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, స్పీకర్, క్యాబినెట్ స్థానాలకు పార్టీ ఎంపిక చేయనున్నది.

# సంపాదకీయం

శనివారం 15-02-2025

## ఎగుమతులతో భారత్ చరిత్ర

భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు.ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది.భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరగుతున్నాయని స్పష్టం చేశారు.విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు.'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది.ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.మనదేశం నుంచి పెట్రోలియం, రత్నాలు, వ్యవసాయ రసాయనాలు, చక్కెర భారీగా ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలుగా ఈ విభాగాలు ప్రపంచ మార్కెట్లలో తమ వాటాను పెంచుకున్నాయి. 2018?2023 మధ్య ఎలక్ట్రికల్ వస్తువులు, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్లు, వాల్వ్లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు పుంజుకున్నాయి.2023లో పెట్రోలియం ఎగుమతులు 84.96 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2018లో 6.45 శాతంగా ఉన్న భారతదేశ మార్కెట్ వాటా గత ఏడాది 12.59 శాతానికి పెరిగింది. 2018లో 16.27 శాతంగా ఉన్న రత్నాల గ్లోబల్ షిప్‌మెంట్‌లలో దేశం వాటా గత ఏడాది 36.53 శాతానికి పెరిగింది. ఇది 1.52 బిలియన్ డాలర్ల ఎగుమతులతో దేశాన్ని అగ్రస్థానానికి చేర్చింది.

# రీసర్వేతో దిద్దుబాటు చర్యలా...

హైదరాబాద్, ఫిబ్రవరి 14, తెలంగాణలో కొద్ది రోజులుగా కుల గణన రచ్చ సాగుతోంది. స్వపక్షం, విపక్షం అన్న తేడా లేకుండా కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు చెలరేగాయి. బీసీ కుల గణన చేసిన విధానం దేశంలో తెలంగాణ ఆదర్శమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి సగర్వంగా ప్రకటించారు. కానీ అందుకు తగ్గట్టుగా కుల గణన జరగలేదని తేలిపోయింది. కేసీఆర్ సర్కార్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేకు, రేవంత్ సర్కార్ చేసిన సర్వేకు మధ్య తేడాలు చర్చాంశనీయంగా మారాయి. 1931లో బ్రిటీష్ పాలకులు చేసిన కుల గణన సర్వే తర్వాత భారత దేశంలో కుల గణన సర్వే జరగలేదు. ఆ గణన ఆధారంగానే దేశంలో రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. 75 సంవత్సరాల తర్వాత బిహార్‌లో 2021లో కుల గణన జరిగింది. అది జరిగిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత గత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. అయితే ఎన్డీఏ గవర్నమెంట్ అధికారంలోకి రావడం, తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోయి, కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు రేవంత్ ప్రభుత్వం బీసీ కులగణనకు పచ్చ జెండా ఊపింది. సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క సభ్యులుగా మంత్రి వర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 160 కోట్లతో శాస్త్రీయంగా సర్వే నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే కోసం 1 లక్షా 3 వేల 889 మంది ఎన్యుమరేటర్లను వినియోగించారు. 1,15, 71, 457 కుటుంబాలను తెలంగాణలో గుర్తించగా ఎన్యుమరేటర్లు 1,12,15,134 కుటుంబాలను సర్వే చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. వివిధ కారణాలతో 3,56,323 కుటుంబాలను సర్వే చేయలేదు. తెలంగాణలో 96.9 శాతం సర్వే కవర్ అయినట్లు 3.1 శాతం సర్వేలో పాల్గొనలేదని ప్రభుత్వం ప్రకటించింది. 2024 నవంబర్ ఆరున సర్వే ప్రారంభించి, 2025 డిసెంబర్ 25వ తేదీతో సర్వేను ముగించారు.

ఈ సర్వేలో తెలంగాణ కులాల శాతం పరిశీలిస్తే..

ఎస్టీల జనాభా శాతం - 10.45

ఎస్సీల జనాభా శాతం - 17.43

మొత్తం ఓసీల జనాభా శాతం - 15.79

ముస్లిం మైనార్టీల జనాభా శాతం - 12.56

ముస్లిం మైనార్టీలలో ఓసీ జనాభా శాతం - 2.48 శాతం

బీసీల జనాభా శాతం - 46.25 శాతం

ముస్లిం మైనార్టీలలో బీసీల శాతం - 10.08 శాతం

ముస్లిం మైనార్టీలు, బీసీలు కలుపుకుని మొత్తం జనాభా శాతం - 56.33

2014 నుంచి పదేళ్లలో అంటే ఈ ఏడాది 2024 వరకు చూస్తే బీసీలు, ఎస్సీ, ముస్లిం జనాభా తగ్గినట్లు, ఓసీ జనాభా మాత్రం పెరిగినట్లు రేవంత్ సర్కార్ చేసిన కుల గణన తేల్చింది. దీనిపై ఆ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుల గణన సర్వే కాగితాలు తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీ,ఎస్సీ నేతలు సైతం దీనిపై గుర్రుగా ఉన్నారు. ఓసీ జనాభా మాత్రమే ఎందుకు పెరిగింది , మిగతా సామాజిక వర్గాల జనాభా ఎలా తగ్గుతుంది. ఇదంతా ఓ కుట్ర లా జరిగిందన్న విమర్శలు వచ్చాయి. దీనికి సరైన సమాధానం ఇవ్వలేని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలది. ఈ కుట్ర కోణం వెనుక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి ఉన్నారన్న చర్చ కాంగ్రెస్‌లో సాగింది. బీసీలకు అవకాశాలు లేకుండా చేసేందుకు ఓ వర్గం వారు కుట్ర పన్నారన్న ఆరోపణలు వచ్చాయి. బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కాంగ్రెస్‌ను ఈ విషయంలో టార్గెట్ చేస్తూ తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ముస్లిం మైనార్టీలకు లబ్ధి చేకూరేలా బీసీ జనాభా తగ్గించి మైనార్టీ సంఖ్య పెంచి చూపించాలని చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభాతో పోల్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన సర్వేలో ఎలా తగ్గిందని ప్రశ్నలు గుప్పించారు. తిరిగి రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు సర్వేలో పాల్గొన లేదని రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు కౌంటర్ ఎటాక్ చేశారు. ఇలా కుల గణన విషయంలో కాంగ్రెస్ సర్కార్ డిఫెన్స్‌లో పడింది. ఇది ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గెలిస్తే దేశ వ్యాప్తంగా బీసీ కుల గణన జరిపి తీరతామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ. ఆ హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు బీసీల జనాభా తగ్గించి చూయించినట్లు విస్తృత ప్రచారం జరుగుతుండటంతో ఆ వార్త పార్టీ హైకమాండ్ వరకు చేరిందని తెలుస్తోంది. ఆ క్రమంలోనే ఇటు బీసీ కుల గణన రచ్చ, మరోవైపు ఎస్సీ వర్గకరణ విషయంలోను ఎమ్మార్పీఎస్ మందకృష్ణ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రెండు విషయాలు కాంగ్రెస్ పార్టీ కంట్లో నలుసుగా మారాయి. ఈ వివాదాలు నడుస్తుండగానే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దు అయింది. అందుకు రాష్ట్రంలోని ఈ పరిస్థితులే కారణమన్న చర్చ హస్తం నేతల్లో నడుస్తోంది. ఇటు ఎస్సీ వర్గీకరణ, అటు బీసీ కుల గణన ద్వారా రాజకీయ లబ్ధి పొందుదామనుకుంటే ఆ వ్యూహం బూమ్ రాంగ్ అయ్యే పరిస్థితి కలిగింది. దీంతో రేవంత్ సర్కార్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇటీవలే జరిగిన మందకృష్ణ మాదిగతో రేవంత్ భేటీ అందులో భాగమని తెలుస్తోంది. మరోవైపు బీసీల ఆగ్రహాన్ని చల్లార్చేందుకు మరో దఫా కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ నెల16 నుంచి 28వ తేదీ వరకు మరోమారు కులగణన చేయనున్నారు. అయితే 3.1 శాతం మంది ఈ గణనలో పాల్గొనలేదు.

# అప్పుడే సెక్రటేరియెట్ లో లీకులా...

హైదరాబాద్, ఫిబ్రవరి 14, తెలంగాణ పరిపాలనా యంత్రాంగం మొత్తం కొలువుదీరే రాష్ట్ర సచివాలయం భవనాలు పెచ్చులూడిన ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. సచివాలయం మూడో అంతస్తు నుంచి ఎదురు వైపున ఉండే డిజైన్ లోని ఓ భాగం ఊడిపోయింది. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి సహా ఇతర మంత్రులు సచివాలయంలోనే ఉన్నారు. ఈ ఘటనలో సెక్రటేరియట్ పార్కింగ్ స్థలంలో ఉంచిన రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ కారుపై పెచ్చులు పడడంతో.. కారు పై భాగం దెబ్బతింది.ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. నిర్మాణం పూర్తయ్యి రెండేళ్లు కూడా పూర్తవకుండానే ఇలాంటి ఘటనలు జరగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దాంతో.. రాష్ట్ర ఉన్నతాధికారులు సైతం ఈ ఘటన పై దర్యాప్తు ప్రారంభించారు.దాదాపు రూ.1200 కోట్లతో నిర్మించిన భవనం. దేశంలోనే అత్యంత పేరున్న సంస్థ నిర్మించిందని ప్రచారం. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడలేదంటూ ప్రభుత్వాలు ఊదరగొట్టేశాయి. తీరా.. రెండేళ్లు కూడా గడవక ముందే పెచ్చులూడుతూ.. నిర్మాణంలోని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో.. ప్రభుత్వ అధికారులతో పాటు పాలకులు సైతం ఆశ్చర్యపోతున్నారు. తాజాగా పెచ్చులూడిన ఘటన పై సెక్రటేరియట్ బిల్డింగ్ ఇంజనీర్లపై ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయం రైలింగ్ పట్టి కూలిపోయి 24 గంటలైనా ఘటనపై అధికారులు నివేదిక ఇవ్వకపోవడంపై సీరియస్ అయ్యారు. 24 గంటల్లోగా తనకు ఈ ఘటన పై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గతంలోని బిల్డింగ్ లను పూర్తిగా నేలమట్టం చేసి 28 ఎకరాల సువిశాల ప్రాంగణంలో నూతన సచివాలయం భవనాన్ని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. 265 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ బిల్డింగ్ ను దేశంలోని అత్యంత ఎత్తైన సచివాలయ భవనాల్లో ఒకటిగా గుర్తించారు. 2019 జూన్ 27న అప్పటి సీఎం కేసీఆర్ భూమిపూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించగా.. 2023 ఏప్రిల్ 30న ప్రారంభోత్సవం చేశారు. ఈ బిల్డింగ్ నిర్మాణ బాధ్యతల్ని షాపూర్ జీ పల్లోంజీ గ్రూప్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. కాగా.. దీని నిర్మాణం కోసం ఏకంగా రూ.1,200 కోట్లు ఖర్చు చేశారు. ఇంతా చేసిన తర్వాత.. రెండేళ్లు కూడా గడవక ముందే.. బిల్డింగ్ గోడలు చాలా వరకు పగుళ్లు కనిపిస్తున్నాయి. పిల్లర్ల పక్కన పొడవైన చీలికలు కనిపిస్తుండంతో.. బిల్డింగ్ నాణ్యతపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో.. రాష్ట్ర సచివాలయ బిల్డింగ్ నిర్మాణంలో లోపాలు, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో పూర్తి వివరాలతో రిపోర్ట్ ఇవ్వాలని బిల్డింగ్ ఇంజనీర్లకు ఆర్ అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పాలన నిర్వహించే నిర్మాణంలో నాణ్యతా లోపాలపై నిర్మాణ సంస్థ షాపూర్ జీ పలోంజి కంపెనీ ప్రతినిధులపై మంత్రి కోమటి రెడ్డి ఆగ్రహం చేశారు. భవనం రెయిలింగ్ కూలిన విషయంలో సంస్థ తరఫున వివరణ ఇచ్చేందుకు సంస్థ ప్రతినిధులు మంత్రిని కలవగా.. కోమటి రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కేంద్ర స్థానమైన భవనాన్నే ఇలా కడితే మిగతా వాటి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఏది ఏమైనా నాణ్యతా లోపాలు ఉంటే.. సదరు సంస్థ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు.

### లోపాలను సమీక్షిస్తున్నాం

ఘటనపై షాపూర్ జి పల్లోంజి నిర్మాణ సంస్థ స్పందించింది. రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ వర్క్‌లో భాగంగా కేబుల్, లైటింగ్ కోసం పనులు చేస్తున్నారని వివరించింది. ఇది నిర్మాణ లోపం వల్ల జరిగింది కాదని స్పష్టం చేసింది. ఊడి పడింది కాంక్రీట్ వర్క్ కాదు.. స్ట్రక్చర్‌కు ఎలాంటి ప్రాబ్లం లేదని వివరించింది. ఊడి పడింది జీఆర్సీ ఫ్రేమ్ అని నిర్మాణ సంస్థ స్పష్టం చేసిందిఇటీవల లైటింగ్ కోసం, కొత్త కేబుల్స్ కోసం జీఆర్సీ డ్రిల్ చేస్తున్నారని పల్లోంజి సంస్థ వివరించింది. డ్రిల్ చేస్తే జీఆర్సీ డ్యామేజ్ అవుతుందని తెలిపింది. స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయి రెండేళ్లు అవుతుందని.. ఎలాంటి నాణ్యత లోపం లేదని వెల్లడించింది. అయినా ఈ ఘటనపై తాను రివ్యూ చేస్తున్నామని.. ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఈ సచివాలయాన్ని గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. అయితే.. సచివాలయ నిర్మాణంలో పలు సమస్యలు ఉన్నట్లు ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. సచివాలయం నిర్మాణంలో నాణ్యత లోపాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేశారు. తన ఛాంబర్‌తో పాటు టాయ్‌లెట్స్‌లోనూ శబ్దాలు వస్తున్నాయని.. అప్పట్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులకు చెప్పారు

# జగిత్యాలపై కవిత ఫోకస్

కరీంనగర్, ఫిబ్రవరి 14, )గిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కారు దిగి, కాంగ్రెస్‌లో చేరారు. దీంతో సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు కవిత కసరత్తు మొదలుపెట్టారు. కాలం కలిసి వస్తే కవిత అసెంబ్లీలో అడుగుపెట్టేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతుంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తోపాటు.. పదిమంది ఎమ్మెల్యేలు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ న్యాయ పోరాటం చేస్తుంది. ఉపఎన్నిక అనివార్యమనే ప్రచారం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఉపఎన్నిక వస్తే సిట్టింగ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది.ముఖ్యంగా జగిత్యాలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫోకస్ పెట్టారు. పట్టున్న జగిత్యాలలో అధికార పార్టీని ఢీకొట్టాలంటే.. కవిత లాంటి వారే సరైన అభ్యర్థి అని పార్టీ భావిస్తుంది. అందులో భాగంగానే కవిత జగిత్యాల గులాబీ శ్రేణులతో మమేకమయ్యే పనిలో నిమగ్నమయ్యారు. తాజాగా కవిత జగిత్యాలలో పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. కులగణన బీసీల రిజర్వేషన్లపై జగిత్యాల నుంచే ఉద్యమం మొదలవుతుందని స్పష్టం చేశారు. పార్టీని ఎవరు వీడిన నష్టం ఉండదని, రాబోయే కాలం బీఆర్ఎస్ దేనని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నిక వస్తే బరిలో ఉంటానని చెప్పకనే చెప్పారు.జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఉపఎన్నికతో సహా 18 సార్లు ఎన్నికలు జరిగితే.. 13 సార్లు కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. టీఆర్ఎస్ ఆవిర్భవించిన తర్వాత.. వరుసగా రెండుసార్లు కారు పార్టీ గెలుచుకుంది. ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపైనే డాక్టర్ సంజయ్ విజయం సాధించారు.సంజయ్ ఇటీవల కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో రాజకీయ దుమారం చెలరేగింది. బీఆర్ఎస్ తోపాటు జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కూడా ఆయన పార్టీ మారడాన్ని వ్యతిరేకించారు. పార్టీ పెద్దల జోక్యంతో కాంగ్రెస్‌లో ఆందోళన సద్దుమణిగింది. కానీ బీఆర్ఎస్ మాత్రం ఆగ్రహంగా ఉంది. ఉప ఎన్నిక వస్తే సంజయ్‌ని ఓడించడమే లక్ష్యంగా కారు పార్టీ కసరత్తు చేస్తుంది.జగిత్యాలలో సామాజికంగా, ఆర్థికంగా.. ఎమ్మెల్యే సంజయ్‌కి గట్టిపట్టు ఉంది. దీంతో బలమైన అభ్యర్థిని బరిలో నిలపాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అందులో భాగంగానే కవిత జగిత్యాలపై నజర్ పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌కు సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఉన్నప్పటికీ.. పార్టీ మారిన సంజయ్ కాంగ్రెస్ తరఫున బరిలో నిలుస్తే.. బీఆర్ఎస్ నుంచి కవిత పోటీ చేస్తారనే టాక్ ఉందిజైలు నుంచి విడుదలయ్యాక రెండోసారి కవిత జగిత్యాలలో పర్యటించారు. ప్రైవేటు కార్యక్రమాలు, కొండగట్టు అంజన్న దర్శనం అని చెబుతున్నా.. ఉపఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా కవిత పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

# ఈ సమ్మర్ చాలా హాట్ గురూ

హైదరాబాద్, ఫిబ్రవరి 14,తెలంగాణకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు వీచే అవకాశముందని పేర్కొంది. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేసింది. వడగాలులు, అత్యధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.తెలంగాణలో ముందుగానే వేసవి కాలం ప్రారంభమైంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహా నగరంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుంచి 38 డిగ్రీలకు చేరుకోవచ్చని.. అలాగే రాష్ట్రంలోనే పలు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. రానున్న 24 గంటల్లో నగరంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రత 33 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీ ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రానున్న 48 గంట్లలో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 21 డిగ్రీలు ఉండొచ్చని తెలిపింది.రాబోయే ఏడు రోజుల్లో హైదరాబాద్ లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 36 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని పేర్కొంది. 2017 లో వీచిన భారీ వడగాలులు వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో వీయొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. 2017లో తెలంగాణలో రికార్డు స్థాయిలో 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అప్పుడు 23 రోజుల పాటు వడగాలులు వీచాయి. కాబట్టి ప్రజలు ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.తీవ్రమైన వడగాలులు, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని వైద్యులు చెబుతున్నారు.హైడ్రేటెడ్ గా ఉండడానికి పుష్కలంగా నీరు తాగాలి.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అవసరమైతేనే బయటకు రావాలి.భారీ వడగాలులు, ఉష్ణోగ్రతల నుంచి బయటపడడానికి తేలికైన తెలుపు రంగు దుస్తులను ధరించాలి. పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా ఉంటే మంచిది.ఈ ఏడాది భారత రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి టీ. బాలాజీ పేర్కొన్నారు. అయితే హిందూ మహాసముద్రం డైపోల్ అండ్ మాడెన్ జూలియన్ ఆసిలేషన్ వంటి అంశాలు భారీ ఉష్ణోగ్రతలు కారణమయ్యే అవకాశం ఉండొచ్చు.హైదరాబాద్ ఏయిర్ క్వాలిటి ఇండెక్స్ 160 వద్ద ఉంటుంది. అయితే ఇది శ్వాసకోశ సమస్యలు ఉన్న వారికి ప్రాణానికే ముప్పు కలిగే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతల ఎక్కువగా ఉన్న సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఫిబ్రవరి నెలలోనే ఎండలు దంచికొడుతున్నాయి. ప్రజలు ఉక్కపోతకు లోనవుతున్నారు. ఉదయం 9 గంటలకే ఎండలు దంచికొడుతుండడంతో నగర వాసులు ఇబ్బందులు



పడుతున్నారు.ఇప్పటి నుంచి ఏప్రిల్ 15 వరకు సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మార్చి నెల మధ్యలో వరకు 37 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఏప్రిల్ చివర్లో ప్రజలకు ఎండలు, ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం పొందే అవకాశం ఉందని వివరించింది.రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో భారీ ఉష్ణోగ్రతలు, వడగాలులు వీచే అవకాశం ఉన్నందున నగర వాసులు వాతావరణ శాఖ సూచనలు పాటించడం ముఖ్యం. ఎప్పటికప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచిస్తున్నారు. వృద్ధులు ఇంటికే పరిమితమైన మంచిదని చెబుతున్నారు. వాతావరణ శాఖ అధికారులు సూచనలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు.

# బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్.

## -నేడు ఆ మహనీయుని జయంతి



సేవాలాల్ మహారాజ్ దేవత మేరామయాడికి సేవకుడిగా ఆమెకే షరతులు విధించి సాధించుకున్న భక్తుడు. బంజారాల ఉన్నతి కోసం కృషి చేశారు. తమను హింస పెడుతున్న బ్రిటీష్ వారితో పోరాడి జాతి పునర్నిర్మాణానికి కృషి చేశారు. సేవాలాల్ మహారాజ్ అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ రంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మాణిబాయి దంపతులకు 1739 ఫిబ్రవరి 15వ తేదీన జన్మించారు. రాథోడ్ వంశానికి చెందినవారు. భీమానాయక్ కు నలుగురు కుమారులు సేవాలాల్, హప, బాదు, బాణ, సేవాలాల్ మొదటి వారు. పుట్టుకతోనే మహా జ్ఞానిగా ఉన్నారు. చిన్నతనంలోనే సకల విద్యలను అభ్యసించారు. ఎవరికి కష్టం వచ్చినా వారి సమస్యలను పరిష్కరించేవారు. ఒకరోజు మేరామయాడి కలలో దర్శనమిచ్చి సేవాలాల్ ను భగత్ గా మారాలని సూచించింది. తాను మద్యం ముట్టనని, మాంసం తిననని రక్తతర్పణ చేయలేననీ, మద్యాన్ని నైవేద్యంగా ఇవ్వడం చేయలేనని సేవాలాల్ చెబుతారు. భక్తితో మాత్రమే పూజించగలనని విన్నవిస్తారు. దీంతో మేరామాయాడి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. సేవాలాల్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతుంది. సేవాలాల్ చిన్న తమ్ముడు బాణాను, ఆంబోతును, గుర్రాలను, 3,755 పశువులను పూర్తిగా నాశనం చేస్తుంది. సేవాలాల్ కు ఒక పూట భోజనం కూడా కరవవుతుంది. సేవాలాల్ మేరామాయాడికి కొన్ని షరతులు పెట్టి తను భగత్ గా ఉంటానని మాట ఇస్తాడు. శాఖాహారిగా ఉంటూ మద్యం సేవించబోనని సేవకుడిగా మారుతాడు. మేరామాయాడి అనుగ్రహించి అతని తమ్ముని పునరుజ్జీవింజేసి, సంపదను తిరిగి ఇస్తుంది. మేరామాయాడికి సవత్సరానికి ఒక సారి కడవ్, చుర్మో, పిండి వంటలు నైవేద్యం సమర్పిస్తామని, జీవహింసను చేయబోమని చెబుతాడు. సేవాలాల్ తన చివరిదశలో యవాత్మల్ జిల్లా డిగ్రాస్ తాలూకాలోని రాయి అనే తాండలో నివసించారు. తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన సేవాలాల్ 1806 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని బేరర్ అకొలా జిల్లాలకు డిగ్రాస్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో పౌర అనే గ్రామంలో నిర్యాణం చెందారు. ఆయన కుటుంబీకులు రెండు మందిరాలను నిర్మించారు. ఒకటి సేవాలాల్ మహారాజ్ కోసం, మరొకటి మేరామాయాడి కోసం. ఏటా ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా గుత్తి నియోజకవర్గంలో సేవాగఢ్, భోగ్ బండార్ నిర్వహిస్తారు.

# రైల్వేకు కలిసొచ్చిన వాటర్ బిజినెస్

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రస్తుతం రైల్ నీర్ నీటిని రూ.15 లీటర్ ధరకు అందిస్తున్న ఐఆర్సీటీసీ, దీనివల్ల భారీగా ఆదాయం ఆర్జిస్తోంది. రోజూ 14 లక్షల నీటిబాటిళ్ల ఉత్పత్తి చేస్తున్న ఈ సంస్థ, 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 39.5 కోట్ల విలువైన బాటిళ్లను ఉత్పత్తి చేసింది. ఈ బాటిళ్ల అమ్మకాలను చూస్తే, ప్రతిరోజూ సుమారు 10.82 లక్షల యూనిట్ల నీటిబాటిళ్లు అమ్మకం కైవసం చేసుకుంటోంది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్సీటీసీ) ప్రయాణికుల సౌకర్యం కోసం 'రైల్ నీర్' పేరుతో సొంత బ్రాండ్‌ను ప్రారంభించింది. రైలు ప్రయాణికులకు పరిశుభ్రమైన నీటిని అందించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రారంభమైన ఈ వ్యాపారం, ఇప్పటివరకు విజయవంతంగా దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం రైల్ నీర్ నీటిని రూ.15 లీటర్ ధరకు అందిస్తున్న ఐఆర్సీటీసీ, దీనివల్ల భారీగా ఆదాయం ఆర్జిస్తోంది. రోజూ 14 లక్షల నీటిబాటిళ్ల ఉత్పత్తి చేస్తున్న ఈ సంస్థ, 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 39.5 కోట్ల విలువైన బాటిళ్లను ఉత్పత్తి చేసింది. ఈ బాటిళ్ల అమ్మకాలను చూస్తే, ప్రతిరోజూ సుమారు 10.82 లక్షల యూనిట్ల నీటిబాటిళ్లు అమ్మకం కైవసం చేసుకుంటోంది. గత ఆర్థిక సంవత్సరంలో కేవలం నీటిబాటిళ్లను మాత్రమే అమ్మి రూ.29.22 కోట్ల ఆదాయాన్ని సాధించి, రికార్డు సృష్టించింది. ఐఆర్సీటీసీకు మొత్తం 16 ప్లాంట్లు ఉన్నాయి. అందులో 4 ప్లాంట్లు సొంతంగా నిర్వహిస్తున్నారు. 12 ప్లాంట్లు పీపీపీ మోడల్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ ప్లాంట్లు నంగ్లోయి, దానాపూర్, పాలూర్, అంబర్నాథ్, అమేథి, పర్నాల, బిలాస్పూర్, సనంద్, హాపూర్, మందిదీప్, నాగ్పూర్, జాగిరోడ్, మనేర్, సంక్రైల వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. తాజా నివేదికల ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 395 మిలియన్ బాటిళ్ల నీటిని ఉత్పత్తి చేశారు. గత ఏడాది, ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేయడం సంస్థకు మరింత లాభం చేకూర్చింది. 2003లో రైల్ నీర్ ప్యాకేజ్డ్ తాగునీటి వ్యాపారం మొదలుపెట్టింది. రైల్ నీర్ నీటిని అత్యాధునిక ఆటోమేటెడ్ ప్లాంట్ ద్వారా ప్రాసెస్ చేస్తారు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ ప్లాంట్, ఇక్కడ ఏ దశలోనూ నీటిని చేతులు తాకవు. దీని ద్వారా ఉత్పత్తి సమయంలో అధిక నాణ్యతను నిర్ధారించేందుకు ఐఆర్సీటీసీ పర్యవేక్షణ చేపడుతుంది. రైల్ నీర్‌ను ఎక్కడా కూడా చేతులు కలవకుండా ఉత్పత్తి చేస్తారు. మొత్తం ప్రక్రియ ఐఆర్సీటీసీ నియంత్రణలో ఉండటం ద్వారా, వినియోగదారులకు శుద్ధమైన, నాణ్యమైన నీటిని అందించడం వల్ల ఈ బ్రాండ్‌కు విశ్వసనీయత పెరిగింది. ఈ విధంగా రైల్ నీర్ ప్రస్తుతం ఐఆర్సీటీసీకి మంచి ఆదాయ వనరుగా మారింది. మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

# తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు బొమ్మగాని ధర్మభిక్షం -నేడు ఆయన జయంతి

ధర్మభిక్షం విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ప్రవేశించారు. పాఠశాల దశలోనే తోటి విద్యార్థులను చైతన్యపరచి, నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద సంచలనమైంది. 1922 ఫిబ్రవరి 15న సూర్యాపేటలో బొమ్మగాని ముత్తిలింగం గౌడ్, గోపమ్మ దంపతులకు జన్మించిన భిక్షం నల్లగొండ జిల్లాలో తొలి విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారు. సూర్యాపేటలో ఆర్యసమాజంతో పాటు 1940లోనే తొలి విద్యార్థి హాస్టల్‌ను నిర్వహించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ హాస్టల్ ప్రథమ వార్షికోత్సవ సభకు హాజరైన హైదరాబాద్ కోత్వాల్ రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి ఆయనను తొలిసారి ధర్మభిక్షంగా సంబోధించారు. ఒక చేతితో దానమడుగుతూ రెండో చేత్తో ధర్మం చేస్తున్న వ్యక్తి కేవలం భిక్షం కాదు ధర్మభిక్షం అని పేర్కొనడంతో ఆనాటి నుంచి ఆయన పేరు ధర్మభిక్షంగా స్థిరపడిపోయింది. నల్లగొండ జిల్లాలో మొదటిసారిగా కార్మికసంఘాన్ని, కమ్యూనిస్టు సెల్‌ను స్థాపించిన ఘనత కూడా ఆయనకే దక్కింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా పనిచేసిన ధర్మభిక్షం చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుక వినిపించారు. 1952లో సూర్యాపేట నుంచి, 1957లో నకిరేకల్ నుంచి పీడీఎఫ్ తరపున, 1962లో నల్లగొండ నుంచి కమ్యూనిస్టు పార్టీ తరపున శాసనసభలో ప్రాతినిధ్యం వహించారు. 1991, 1996లో సీపీఐ అభ్యర్థిగా నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ప్రజాపోరాటాలకు సూర్యాపేటతో పాటు నల్లగొండ జిల్లాను కేంద్ర బిందువుగా మార్చడంలో ధర్మభిక్షం సాగించిన కృషి స్ఫూర్తి దాయకమైనది. సామాన్య రైతు కూలీలతో పాటు విద్యావంతులు, ఉద్యోగులు, మహిళలను కూడా పెద్ద సంఖ్యలో ఉద్యమంలోకి ఆకర్షించి, కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెట్టడంలో చేసిన కృషి మరువలేనిది. కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మభిక్షం కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించారు. దున్నేవాడిదే భూమి అన్నట్టుగా గీసేవాడిదే చెట్టు అన్న నినాదం ఇచ్చి వారి హక్కుల కోసం పోరాడారు. ఆయన సాగించిన కృషి ఫలితంగానే ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చింది. ప్రజా ఉద్యమ క్షేత్రంలో, చట్టసభల్లోనూ పేదల పక్షాన నిలబడి, వారి తరపున కలబడిన ధర్మభిక్షం 89 ఏళ్ళ వయసులో ఇంట్లో జారి పడటంతో ఆయన తుంటి ఎముకకు దెబ్బతగిలింది. హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో ఫిబ్రవరి 11న శస్త్రచికిత్స జరిపారు. తర్వాత తేరుకున్నప్పటికీ ఉపిరితిత్తుల సమస్య జఠిలం కావటంతో చికిత్స పొందుతూ 2011, మార్చి 26న తుదిశ్వాస విడిచారు. ఆయన అవివాహితుడు సోదరుని కుమారున్ని దత్తత తీసుకున్నారు. ప్రజల మనిషిగా సామాన్య జీవితం గడిపిన ధర్మభిక్షం అందరికీ ఆదర్శప్రాయుడు.

# అమెరికా, లండన్ బాటలో భారత్

## అక్రమ వలసల నియంత్రణ దిశగా అడుగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14, వీసా, పాస్‌పోర్ట్ లేకుండా భారతదేశంలోకి ప్రవేశించే వారికి త్వరలో కఠినమైన శిక్షలు తప్పవు. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించే విదేశీయులకు ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానా విధించేందుకు కేంద్ర సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకోసం కఠినమైన చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ బిల్లును పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ 2025 చట్టాన్ని తీసుకు వచ్చేందుకు కేంద్ర సర్కార్ కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రత, సార్వభౌమత్వానికి ముప్పు ఉందని పేర్కొంటూ ఒక విదేశీ పౌరుడు భారతదేశంలోకి ప్రవేశించడాన్ని నిరోధించడం ఇదే మొదటిసారి. ఇది మాత్రమే కాదు, ఒక విదేశీయుడికి మరొక దేశంతో ప్రత్యేక సంబంధం ఉంటే, అతను భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించవచ్చు. కొత్త చట్టం ప్రకారం, ఇమ్మిగ్రేషన్ అధికారిదే తుది నిర్ణయం. ఆయన తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే. దీనికి ముందు కూడా, విదేశీ పౌరులు ప్రవేశించకుండా నిరోధించారు. కానీ ఇది ఏ చట్టం, ఏ నియమంలో స్పష్టంగా ప్రస్తావించలేదు. ఇప్పుడు ఈ నిబంధన చట్టంగా అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది వలస ప్రక్రియను మరింత కఠినతరం చేస్తుందని భావిస్తున్నారు. ఒక విదేశీయుడు నకిలీ పత్రాలను ఉపయోగించి భారతదేశంలోకి ప్రవేశిస్తే, అతన్ని దేశం నుండి బహిష్కరించడమే కాకుండా, రెండు సంవత్సరాల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అంతేకాదు అదనంగా, రూ. లక్ష నుండి రూ. 10 లక్షల వరకు జరిమానా కూడా విధించవచ్చు. ప్రస్తుతం, వలసలు అడ్డుకునేందుకు విదేశీయులకు సంబంధించి నాలుగు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయి. వీటిని కొత్త సమగ్ర చట్టంలో చేర్చాలని యోచిస్తున్నారు. ఈ కొత్త నియమాలు 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025' కింద వస్తాయి. దీని కింద, పాత చట్టాలను విలీనం చేయడం జరుగుతుంది. విదేశీయుల చట్టం, 1946, పాస్‌పోర్ట్ చట్టం, 1920, విదేశీయుల రిజిస్ట్రేషన్ చట్టం, 1939 మరియు ఇమ్మిగ్రేషన్ (కెరీర్ లయబిలిటీ) చట్టం, 2000. కొత్త చట్టం అమలు తర్వాత, ఈ నాలుగు పాత చట్టాలను సమగ్ర చట్టాన్ని రూపొందించడానికి సవరిస్తారు. తద్వారా విదేశీ పౌరుల పర్యవేక్షణ మరియు దేశ భద్రతను బలోపేతం చేయవచ్చు. ప్రస్తుతం భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి గరిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తున్నారు. ఒక వ్యక్తి నకిలీ పాస్‌పోర్ట్‌తో భారతదేశానికి వస్తే, అతనికి గరిష్టంగా ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష, రూ. 50,000 వరకు జరిమానా విధించడం జరుగుతుంది. కొత్త చట్టం ప్రకారం, ఉన్నత విద్య కోసం భారతదేశంలోని ఏదైనా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే ఏ విదేశీ విద్యార్థి అయినా వారి సమాచారాన్ని విదేశీయుల నమోదు అధికారులకు అందించాల్సి ఉంటుంది. అలాగే, విదేశీ పౌరులకు వసతి అందుబాటులో ఉన్న ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, వైద్య సంస్థలకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. అయితే ఒక విదేశీయుడు నిర్దేశించిన వీసా వ్యవధికి మించి భారతదేశంలో ఉండిపోతే, వీసా నియమాలను ఉల్లంఘిస్తే లేదా ఏదైనా నిషేధిత ప్రాంతాన్ని సందర్శిస్తే, వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ. 3 లక్షల వరకు జరిమానా కొన్ని సందర్భాల్లో రెండూ అనుభవించాల్సి ఉంటుంది. ఒక విదేశీ పౌరుడికి చెల్లుబాటు అయ్యే వీసా లేదా పాస్‌పోర్ట్ లేకపోతే, అతన్ని భారతదేశానికి తీసుకువచ్చే వ్యక్తి కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాంటి వ్యక్తిపై ఇమ్మిగ్రేషన్ అధికారులు రూ.5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం, ఏ విదేశీ పౌరుడైనా భారతదేశంలోకి ప్రవేశించడాన్ని నిషేధించడానికి, భారతదేశం విడిచి వెళ్లమని ఆదేశించడానికి, ఒక నిర్దిష్ట ప్రాంతంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి, అతని బయోమెట్రిక్ డేటాను నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంటుంది. ఈ కొత్త చట్టంతో, భారతదేశ సరిహద్దుల భద్రతను మరింత బలోపేతం చేయవచ్చు. అక్రమంగా ప్రవేశించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల దేశంలో భద్రతా వ్యవస్థ మరింత ప్రభావవంతంగా మారుతుంది.

# పింక్ బుక్ కామెంట్...

మెదక్, ఫిబ్రవరి 14,పరీక్షల్లో కాపీ కొట్టడం మనం చూసే ఉంటాం. కానీ పాలిటిక్స్ లో కూడ కాపీయింగ్ మొదలైంది. టీడీపీ అంటే అస్సలు పడని ఓ పార్టీ, ఇప్పుడు టీడీపీ దారిలోనే నడుస్తుందట. ఏపీలో రెడ్ బుక్ అంటుంటే, తెలంగాణలో పింక్ బుక్ ఓపెన్ చేశామని ప్రకటించారు బీఆర్ఎస్ కు చెందిన మహిళా నేత కవిత. తాజాగా కవిత చేసిన కామెంట్స్ కి టీడీపీని బీఆర్ఎస్ కాపీ కొట్టిందంటూ నెటిజన్స్ రెస్పాండ్ అవుతున్నారు. ఏపీలో మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర నిర్వహించారు. ఆ పాదయాత్రలో కార్యకర్తలు తమ ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తమను అకారణంగా వైసీపీ నాయకులు, అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అప్పుడు పుట్టిందే రెడ్ బుక్.. తమ కార్యకర్తలను చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ఇబ్బందులకు గురి చేసిన వారి పేర్లు, తప్పక రెడ్ బుక్ లో ఉంటాయని లోకేష్ చెప్పారు. ఎన్నికలు వచ్చాయి. కూటమి అధికారంలోకి వచ్చింది. రెడ్ బుక్ ఓపెన్ అయినట్లేనని చెప్పవచ్చు. ఎందుకంటే పలువురిని పోలీసులు అరెస్ట్ చేయడం, తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కూడ అరెస్ట్ చేయగా రెడ్ బుక్ ఓపెన్ అంటూ ప్రచారం సాగుతోంది. అయితే లోకేష్ ఓపెన్ చేసిన రెడ్ బుక్ ను చూసి, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కూడ కాపీ కొట్టేసిందని చెప్పవచ్చు. ఏపీలో అక్రమ కేసులతో ఇబ్బందులు ఎదుర్కొన్న టీడీపీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకు రెడ్ బుక్ ఓపెన్ చేస్తే, తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా పింక్ బుక్ ఓపెన్ కానుందని ప్రచారం సాగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. అధికారం వచ్చాక అందరి సంగతి తేలుస్తాం. పింక్ బుక్ ఓపెన్ చేశామంటూ ప్రకటించారు. టీడీపీ ఓటమి ఖాయమంటూ ఎన్నికల ముందు వరకు బీఆర్ఎస్ ముఖ్య నేతల నోట వినిపించిన మాట వాస్తవమే. అటువంటి పరిస్థితుల్లో టీడీపీ రెడ్ బుక్ ను కాపీ కొట్టి పింక్ బుక్ అంటూ కవిత కామెంట్స్ చేశారని నెటిజన్స్ అంటున్నారుతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓ వైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమ పథకాలను సాగిస్తోంది. ఇటీవల దావోస్ పర్యటన వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి, లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకువచ్చారు. ఇలా కాంగ్రెస్ పాలన సాగుతుండగా, బీఆర్ఎస్ సోషల్ మీడియా మాత్రం ఓ రేంజ్ లో విమర్శల పర్వాన్ని సాగిస్తోందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. సాక్షాత్తు మంత్రి సీతక్కను ఉద్దేశించి బీఆర్ఎస్ సోషల్ మీడియా చేసిన ట్రోలింగ్ కి తెలంగాణ సమాజం పూర్తిగా వ్యతిరేకించింది. సీఎం రేవంత్ రెడ్డి కూడ అసెంబ్లీలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. పలుమార్లు బీఆర్ఎస్ సోషల్ మీడియా హద్దులు దాటి ప్రవర్తించగా, చట్టం తనపని తాను చేసుకుపోయింది. లైన్ దాటి మరీ ప్రవర్తిస్తున్న సోషల్ మీడియా టీంను కంట్రోల్ చేయకుండా, కవిత పింక్ బుక్ అంటూ కామెంట్స్ చేయడం ఏమిటని కాంగ్రెస్ అంటోంది. అక్రమ కేసులు ఎక్కడా బనాయించిన దాఖలాలు లేవని, టీడీపీ రెడ్ బుక్ ను చూసి కవిత కాపీ కొట్టారని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. ఏదిఏమైనా తమ పార్టీ అంటే అస్సలు పడని బీఆర్ఎస్.. తమను కాపీ కొట్టిందని టీడీపీ సోషల్ మీడియా అంటోంది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవికి నిరసన సెగ

## హామీలపై నిలదీసిన గ్రామస్థులు

రంగారెడ్డి,రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల పరిధిలోని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవికి నిరసన సెగ ఎదురయింది. మీరు వాగుపై వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు.. ఏమైంది సారు అంటూ మహిళలు నిలదీసారు. రైతుబంధు ఇస్తలేరు, రూ.2500 ఇస్తలేరు, రుణమాఫీ కాలేదు, ఎందుకు వచ్చారు? అంటూ నిలదీసారు. పోలీసుల సహాయంతో అక్కడి నుంచి ఇర్విన్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే, ఎంపీని గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రం చేయాలంటూ, ఇర్విన్ రిజర్వాయర్ను రద్దు చేయాలంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు, స్థానికులకు మధ్య తోపులాట జరిగింది...

# ట్రంప్ సుంకాలకు... మోడీ దెబ్బ...



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14, ప్రపంచ సుంకాల యుద్ధంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన టారిఫ్ దాడి నేపథ్యంలో, భారతదేశం తగిన ప్రతిదాడితో సరైన సమాధానం చెప్పింది. ప్రపంచ సుంకాల యుద్ధం సవాళ్లను ఎదుర్కోవడానికి, భారతదేశం, నాలుగు యూరోపియన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్యాన్ని అమలు చేయబోతోంది. దీనివల్ల, భారతదేశం ఆ దేశాలతో ఎటువంటి ఆటంకం లేకుండా వాణిజ్యం నిర్వహించుకునేందుకు వీలు కలుగుతుంది. అంటే, అమెరికా విధించిన సుంకాల ప్రభావం భారత్‌పై పరిమితంగానే ఉండనుంది. భారతదేశం – నాలుగు యూరోపియన్ దేశాలు కలిసి మాట్లాడుకుని, సుంకాల అడ్డంకులను పరిష్కరించడానికి సమర్థవంతమైన ఒ ప్రభావంతమైన పరిష్కారాలను కనుగొంటాయి. దీనికోసం, భారతదేశం, కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇఈఎం డెస్క్‌ను ఏర్పాటు చేసింది. ఇఈఎం అంటే "యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్". ఇది సభ్య దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యాన్ని సులభంగా మారుస్తుంది. గత ఏడాది (2024) మార్చి 10న, ఏర్పాటు కోసం ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాన్ని "వాణిజ్యం ఒ ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అని పిలుస్తున్నారు. ఈ అగ్రిమెంట్ ఈ సంవత్సరం ముగింపు నాటికి అమల్లోకి వస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ సోమవారం వెల్లడించారు. భారత్ మంటపంలో ఇఈఎం కోసం ప్రత్యేక డెస్క్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. నార్వే, స్విట్జర్లాండ్, ఐస్ల్యాండ్, లీచ్‌టెన్‌స్టైయిన్ సభ్య దేశాలు. ఇవి నాలుగు యూరోపియన్ యూనియన్ వెలుపల ఉన్న దేశాలు. ప్రత్యేక డెస్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్విట్జర్లాండ్ విదేశాంగ మంత్రి హెలెన్ బడ్లిగర్ ఆర్టెడా, నార్వే వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి టోమస్ నార్వోల్, ఐస్లాండ్ శాశ్వత విదేశాంగ మంత్రి మార్టిన్ ఐజోల్ఫ్సన్, లీచ్టెన్‌స్టైయిన్ విదేశాంగ మంత్రి డొమినిక్ హాస్లర్ పాల్గొన్నారు. డొనాల్డ్ ట్రంప్ సుంకాల దాడి తర్వాత, గ్లోబల్ బిజినెస్ లీడర్ల ఆందోళనల మధ్య, భారతదేశంలో ఇఈఎం డెస్క్ ఏర్పాటు కీలకంగా మారింది. వచ్చే 15 సంవత్సరాలలో, ఈ నాలుగు దేశాల నుంచి భారతదేశం 100 బిలియన్ అమెరికన్ డాలర్ల (రూ. 8.75 లక్షల కోట్లు) విలువైన పెట్టుబడి ప్రతిపాదనలను అందుకోనుంది. స్విస్ గడియారాలు, చాక్లెట్లు, కట్ ఒ పాలిష్ చేసిన వజ్రాలు వంటి అనేక ఉత్పత్తులు చాలా తక్కువ ధరలకు లభిస్తాయి. మన దేశంలో కార్యకలాపాలు ప్రారంభించాలని చూస్తున్న ఇఈఎం కంపెనీలకు ఇఈఎం డెస్క్ మద్దతు అందిస్తుంది. కొత్తగా సుమారు 10 లక్షల ఉద్యోగాల సృష్టి జరుగుతుందని అంచనా వేశారు. మరో 50 లక్షల నుంచి 60 లక్షల వరకు ప్రత్యక్ష ఒ పరోక్ష ఉద్యోగాలకూ అవకాశం ఉందని పీయూష్ గోయల్ చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల్లో ఇఈఎం ప్రత్యేకంగా నిలుస్తుంది. 27 దేశాల సమూహం అయిన యూరోపియన్ యూనియన్‌తో భారతదేశం విడిగా సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతోంది

# గవర్నర్ పాలన వెనుక బీజేపీ వ్యూహం

ఇంఫాల్, ఫిబ్రవరి 15, కుకి, మైతేయి వర్గాల మధ్య తీవ్రస్థాయిలో గొడవలు జరుగుతున్నాయి. ఈ రెండు వర్గాలు ఘర్షణ పడుతున్న నేపథ్యంలో వందలాది మంది చనిపోయారు. కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది.. కేంద్ర బలగాలు అక్కడ పహారా కాస్తున్నప్పటికీ శాంతిభద్రతలు ఇంకా అదుపులోకి రాలేదు.. దీంతోపాటు మణిపూర్ రాష్ట్రానికి మొన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన బీరేన్ సింగఓ వర్గానికి కొమ్ముకొస్తున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ చెందిన ఎమ్మెల్యేలు కూడా అదే పల్లవి అందుకున్నారు. ఒకవేళ విశ్వాస పరీక్ష జరిగితే ఎమ్మెల్యేలు విప్ ను సైతం ధిక్కరించే ప్రమాదం ఉండడంతో.. బిజెపి అధిష్టానం రంగంలోకి దిగింది. దీంతో బీరేన్ సింగ్ రాజీనామా చేయక తప్పలేదు. ఇటీవల ఆయన తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేశారు. దానికంటే ముందు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో ఆయన భేటీ అయ్యారు. అమిత్ షా సూచనలతోనే బీరెన్ సింగ్ రాజీనామా చేసినట్టు తెలుస్తోంది.. విశ్వాస పరీక్ష పెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిన ఒకరోజు ముందుగానే.. బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకోవడంతో మణిపూర్ రాజకీయాలలో అనూహ్య మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో తదుపరి సీఎం ఎవరు అనే విషయంపై సందిగ్ధత ఏర్పడింది. అయితే కొత్త ముఖ్యమంత్రిని నియమిస్తారని.. మణిపూర్ రాష్ట్రంలో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితులను బిజెపి అధిష్టానం చక్క దిద్దుతుందని అందరూ భావించారు. కానీ గురువారం రాత్రి కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మణిపూర్ ముఖ్యమంత్రి ఇటీవల రాజీనామా చేసిన నేపథ్యంలో.. ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి 2023 నుంచి మణిపూర్ రాష్ట్రంలో ఘర్షణలు తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. మైతేయి, కుకీ వర్గాలు హోరాహోరీగా ఘర్షణ పడుతున్నాయి. అంతకంతకు హింస పెరుగుతున్న నేపథ్యంలో.. రెండు వర్గాల వారు చనిపోతున్న నేపథ్యంలో.. కేంద్రం రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రపతి పరిపాలన విధించాలని గతంలోనే కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విపక్షాలు కూడా పార్లమెంటు వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని ఇదే విషయంపై నిలదీశాయి. అయితే ఇన్ని రోజులకు కేంద్రం మణిపూర్ ప్రాంతంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వం తీరును స్వాగతిస్తున్నాయి.

# వంశీని పక్కాగా బుక్ చేస్తున్నారే

విజయవాడ, ఫిబ్రవరి 15, వల్లభనేని వంశీ అరెస్టుపై టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ నేతలు ఖండిస్తుంటే.. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయ్యిందని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. లిస్టులో మరికొందరు ఉన్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. కిడ్నాప్, దాడికి సంబంధించిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. వంశీకి నోటీసులు ఇచ్చారు. వంశీని అరెస్టు చేస్తున్నట్టు ఆయన భార్యకు పోలీసులు తెలియజేశారు. అయితే ఈ వ్యవహారంపై వైసీపీ, టీడీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ ఖండించగా.. టీడీపీ నాయకులు సమర్థిస్తున్నారు.'వంశీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం. ఉపసంహరించుకున్న కేసులో అరెస్ట్ ఏంటి. కక్షపూరిత రాజకీయాలు ఉండకూడదు. ఇలాంటి రాజకీయాలు మంచిది కాదు' అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనకి వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ప్రత్యక్ష ఉదాహరణ. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు కేసు వెనక్కి తీసుకున్నాడు. అయినా అక్రమంగా వంశీని అరెస్ట్ చేయడమేంటి? వంశీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పలువురు వైసీపీ నేతలు స్పష్టం చేశారు'వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైంది. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతని అనుచరులు నా ఇంటి పైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం డిమాండ్ చేశారు.వంశీపై కేసులు నమోదు చేసే క్రమంలో పోలీసులు ఆధారాలు క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వంశీపై ఫిర్యాదు చేసిన కిరణ్, సత్య వర్ధన్ కుల ధ్రువీకరణ పత్రాల కావాలంటూ విజయవాడ రూరల్ ఎమ్మార్వోకు విజయవాడ ఏసిపి దామోదర్ లేఖ రాశారు. వల్లభనేని వంశీతో పాటు మరికొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినందుకు ఫిర్యాదుదారుల కుల దృవీకరణ పత్రం అవసరం ఏర్పడింది.కేసు విచారణ ముందుకు వెళ్లాలంటే ఫిర్యాదు దారుల కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అంటున్నారు విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్. ఏసీపీ లేఖతో రెవిన్యూ అధికారులను రామవరప్పాడులోని సత్యవర్ధన్ ఇంటికి వెళ్లారు. అక్కడ తాళాలు వేసి ఉన్నాయి. ఆయన ఫ్యామిలీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. రామవరపాడులో ఇంట్లో ఎవరు అందుబాటులో లేనందున రెవెన్యూ




అధికారులు వెనుదిరిగారు. వంశీతోపాటు మరికొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఫిర్యాదుదారుల కమ్యూనిటీ నిర్ధారించాల్సి వుంది. ఇదిలావుండగా వారం రోజులుగా సత్య వర్ధన్‌ను విశాఖపట్నంలో బంధించారు వంశీ అనుచరులు. సత్యవర్ధన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్యామిలీ సభ్యులు. వర్ధన్ మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వైజాగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వంశీ అనుచరుల నుంచి సత్యవర్ధన్ ను కాపాడారు పోలీసులు. ఇదిలావుండగా పోలీసుల తీరుపై వంశీ లాయర్లు మండిపడ్డారు. గంటకు పైగా కృష్ణలంక పీఎస్ లో వల్లభనేని వంశీ ఉంచి విచారించారు పోలీసులు. ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. మరి న్యాయమూర్తి ముందు ఇవాళ వంశీని హాజరుపరుస్తారా లేదా అనేది చూడాలి.కేసు ఏంటీ..రెండేళ్ల కిందట గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది. రాళ్లు, కర్రలతో కొందరు దాడికి తెగబడ్డారు. ఓ కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే.. అతన్ని బెదిరించి, కిడ్నాప్ చేసి.. దాడి చేసినట్టు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.పక్కాగా సెక్షన్లు వల్లభనేని వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. 140 (1), 308, 351 (3), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. అయితే పోలీసులు గత నాలుగు గంటలుగా సత్యవర్ధన్ కిడ్నాప్ పైనే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కోర్టులో అఫడవిట్ ను విత్ డ్రా చేసుకోవడం వెనక ఆయనను బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రశ్నిస్తున్నారు. పది లక్షల రూపాయల నగదును కూడా సత్యవర్ధన్ కు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో వల్లభనేని వంశీతో పాటు మరో ఐదుగురిపైన కూడా కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పెట్టిన కేసులు నాన్ బెయిల్ బుల్ వి ఉండటంతో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలు ఇప్పట్లో లేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. విశాఖలో ఉన్న సత్యవర్ధన్ ను కూడా విజయవాడకు తీసుకు వచ్చి పటమట పోలీస్ స్టేషన్ లో విచారణ జరుపుతున్నారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ను కూడా రికార్డు చేస్తున్నారు. పకడ్బందీగా పోలీసులు ఈ కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో ఇప్పటి వరకూ తమకు చెప్పలేదని వంశీ సతీమణి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని భార్య పంకజ శ్రీ అన్నారు. అయితే విచారణ ముగిసిన తర్వాత వల్లభనేని వంశీని వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో హాజరుపర్చనున్నారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా పోలీసులు 144 సెక్షన్ విధించారు

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు

తిరుపతి, ఫిబ్రవరి 15,ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్థీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. దీంతో రోజాకు రానున్న రోజులు కష్టాలు తప్పవని వైసీపీ నేతలే చెబుతున్నారు.

# రిలాక్స్ మూడ్ లో చంద్రన్న

విజయవాడ, ఫిబ్రవరి 14,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు ఒకలా ఉంటారు. వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరించేవారు. అయితే ఈసారి మాత్రం గత పథ్నాలుగు ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కనిపించని మార్పు చంద్రబాబులో ఇప్పుడు కనిపిస్తుంది. గత పథ్నాలుగేళ్లు చంద్రబాబు నిర్వరామంగా రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. తనకుతానే రాష్ట్రానికి సీఈవోగా ప్రకటించుకున్నారు. ఆయన నాడు ఉంటే సీఎం ఆఫీసులో లేకుంటే జిల్లాల పర్యటనల్లో మరీ లేకపోతే పార్టీ కార్యాలయంలో... ఇలా గడిచేది ఆయన దినచర్య. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా 2014 నుంచి 2019 వరకూ దాదాపు అదే పంథాను కొనసాగించారు. కానీ ఈసారి మాత్రం ఆయనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. రిలాక్స్ మూడ్ లో కనిపిస్తున్నారు. అంటే గతంలో మాదిరిగా అధికారులపై హడావిడి చేయడం కనిపించడం లేదు. ఆకస్మిక తనిఖీలు లేవు.తనను 1995 నాటి ముఖ్యమంత్రిగా చూస్తారని చంద్రబాబు ఆ మధ్య చెప్పినప్పటికీ ఆ విధమైన పోకడలకు ఆయన పోవడం లేదు. ఎంత కష్టపడినా ఇంతేలా అనుకున్నారో? మరి మరో కారణమో తెలియదు కానీ నాటి చంద్రబాబులో ఉన్న ఫైర్ కనిపించడం లేదన్నది ఆయనను దగ్గర నుంచి గమనిస్తున్న నేతలు చెబుతున్నారు. నాడు సెక్రటేరియట్ లో ఎనిమిదన్నర గంటల వరకూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించేవారు. తర్వాత ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చేవారు. అక్కడ నేతలతో దాదాపు రాత్రి పది గంటల వరకూ చర్చించే వారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? నేతలకూ దూరంగానే... కానీ ఇప్పుడు నేతలతో చర్చించడం పూర్తిగా మానేశారంటున్నారు. ఏదైనా ఎన్నికలుంటే తప్ప ఆ జిల్లా నేతలతోనూ పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశమవ్వడం లేదు. ఇక ప్రతి శనివారం పార్టీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లాలనుకున్నా పని వత్తిడితో అన్ని సార్లూ అది సాధ్యం కావడం లేదు. కానీ వీలున్నప్పుడల్లా శనివారం మాత్రం పార్టీ ఆఫీసుకు వెళ్లి కార్యకర్తల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఆదివారం అయితే ఆయన చాలా రిలాక్స్ గా కనిపిస్తున్నారు. వీలయితే శని, ఆదివారాలు హైదరాబాద్ వెళ్లిపోతారు. మంత్రులకు కూడా ఆదివారాలు ఫ్యామిలీలతో గడపాలని చంద్రబాబు చెప్పడం చూసి ఆయనలో వచ్చిన మార్పుకు సీనియర్ నేతలు విస్తుపోతున్నారు. ఒకనాడు తాను నిద్రపోను.. మిమ్మల్ని నిద్రపోనివ్వననే నినాదం చంద్రబాబు అందిపుచ్చుకున్నారు.అలుపెరగకుండా పనిచేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత మాత్రం ఉదయం పదకొండు లేదా పన్నెండు గంటలకు సచివాలయానికి వస్తారు. తిరిగి ఆరు గంటలకు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకుంటున్నారు. లోకేష్ చేతికి రాజకీయంగా అందిరావడంతో పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. జిల్లాలో నేతల మధ్య విభేదాలనుకూడా లోకేష్ పరిష్కరిస్తుండటంతో చంద్రబాబుకు పెద్దగా రాజకీయంగా పనిలేకుండా పోయిందంటున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే ఆయన పరిమితమవుతూ తన ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకుంటున్నారని చెబుతున్నారు.



# నెక్స్ట్ కొడాలేనా

విజయవాడ, ఫిబ్రవరి 14, వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ అవుతున్నారు. తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తో మరో టాపిక్ ఏపీలో నడుస్తుంది. తర్వాత ఎవరు? తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ పార్టీని ధిక్కరించి చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా, లోకేష్ పై సయితం అనేక వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఇక వల్లభనేని వంశీపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత నెక్స్ట్ అరెస్ట్ ఆ వైసీపీ నేత వైపు అన్ని వేళ్లూ చూపుతున్నాయి.టీడీపీ టార్గెట్ లో కొడాలి నాని ప్రధానంగా ఉన్నారు. కొడాలి నానిని కూటమి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓడించింది. టీడీపీలో ఎదిగిన కొడాలి నాని తర్వాత వైసీపీలోకి మారిపోయారు. వల్లభనేని వంశీ తరహాలోనే చంద్రబాబు, లోకేష్ ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. దీంతో పాటు అమరావతి రైతులు యాత్రగా బయలుదేరి గుడివాడ కు వచ్చినప్పుడు అక్కడ జరిగిన అల్లర్లతో కూడా ఆయన టీడీపీ అధినాయకత్వానికి కంటగింపుగా తయారయ్యారు. బాలకృష్ణ నుంచి ఎవరినీ వదిలిపెట్టకుండా విమర్శలు చేసే కొడాలి నాని ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి ఎక్కువ సమయం హైదరాబాద్ కే పరిమితమయ్యారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? కార్యకర్తలు, నేతల ఒత్తిడితో... గుడివాడకు అప్పుడప్పుడూ వచ్చిపోతున్నారు. ఆయనపై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు. కొడాలి నాని ప్రధాన అనుచరులను ఇటీవల అరెస్ట్ చేయడంతో నాని అరెస్ట్ కూడా త్వరలోనే ఉంటుందని అందరూ భావించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వం తొలుత వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వారిని అలా వదిలిపెడితే ఎలా ఊరుకుంటామని అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొడాలి నాని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరుతో టీడీపీ నేతలు కూడా ఆగ్రహంగా ఉన్నారు. కొడాలి నానిని కంట్రోల్ చేయాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతలు చెబుతూనే ఉన్నారు. . ఇప్పుడు వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడంతో నెక్స్ట్ టార్గెట్ కొడాలి నాని అంటూ సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. కొడాలి నాని కూడా ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్నారు. కొడాలి నానిని తొలిసారి ఓడించి ఊపుమీదున్న టీడీపీ నేతలు ఆయనను అరెస్ట్ చేసి తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో అనేక మంది కొడాలి నాని చేతిలో ఇబ్బదులు పడ్డారు. వారి చేత ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫిర్యాదులు అందిన వెంటనే కొడాలి నానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. అయితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ అగ్రనాయకత్వం చెబుతున్నా కొడాలి నానీ గెట్ రెడీ అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

# 3 పథకాలకు బడ్జెట్ లో కేటాయింపులు

విజయవాడ, ఫిబ్రవరి 14, ఈ నెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 28న పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు బడ్జెట్ కూర్పుపై ఫోకస్ పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే కొత్త పథకాలు ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిఓవైపు ఆదాయం తగ్గింది. మరోవైపు సంక్షేమ పథకాల భారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో.. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ.. బడ్జెట్ రూపకల్పన చేస్తున్నట్టు కూటమి నేతలు చెబుతున్నారు. తాజాగా బడ్జెట్ కూర్పుపై సీఎం చంద్రబాబు.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో సమీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. 1.కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక.. తొలిసారి పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. అటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు.. సీఎం చంద్రబాబు ఈ బడ్జెట్‌పై ఫోకస్ పెట్టారు.సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను.. కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు..కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణపై చంద్రబాబు దృష్టి పెట్టారు.

పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాఖల వారీగా మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఇప్పటివరకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర, సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఫరూక్‌తో పయ్యావుల కేశవ్ సమావేశమయ్యారు.హంద్రినివా, వెలిగొండ, చింతలపూడి ఎత్తిపోతల వంశధారా, గాలేరు– నగరి తోపాటు.. ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని రామానాయుడు కోరారు.సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి గత బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించారు. ఈసారి మరికొంత పెంచాలని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి కోరారు.

# చికెన్ ప్లేస్ లోకి మటన్...

ఏలూరు, ఫిబ్రవరి 14,వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందట.. అలా ఉంది.. ఇప్పుడు బర్డ్‌ఫ్లూ వైరస్ శుభకార్యాలయాలపై ఎఫెక్ట్ పడుతోంది. మహూర్తాలు బాగున్నాయని పెళ్లిలు, ఇతర శుభకార్యక్రమాలు ఎక్కువ పెట్టుకున్నారురర జనాలు. సడెన్‌గా బర్డ్‌ఫ్లూ రావడంతో దాని ఎఫెక్ట్ భోజనాలపై తీవ్రంగా పడిందని అంటున్నారు నిర్వాహకులు. ఇటీవల కాలంలో ప్రతీ వేడుకకు ముక్కలేకుండా ముద్దదిగదని పరిస్థితి నెలకొంది. చాలా మంది నాన్‌వెజ్ వంటకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు పెళ్లి వేడుక రోజున కేవలం వెజ్ వంటకాలు వడ్డిస్తున్నప్పటికీ ఆ తరువాత జరిపే వేడుకలకు, రిసెప్షన్లకు మాంసాహార వంటకాలు తప్పనిసరి చేస్తున్నారు.బర్డ్ ఫ్లూ పుణ్యమా అని నాన్‌వెజ్ వంటకాల్లో చికెన్ స్థానంలో మటన్ వచ్చి చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల లక్షల్లో కోళ్లు మృత్యువాతపడడం, బర్డ్‌ఫ్లూ వైరస్ చాలా వేగంగా వ్యాప్తి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టడి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం లేదని చెబుతున్నా జనం భయం మాత్రం పోలేదు. ఈ క్రమంలోనే చికెన్, కోడిగుడ్లు అమ్మకాలు పడిపోతున్నాయి. అంతే కాదు పంక్షన్ల మెనూ నుంచి చికెన్ ఐటెం తీసేసి దాని స్థానంలో మటన్ చేర్చుతున్నారు. దీంతో ఒక్కసారిగా ఖర్చు భారీగా పెరగడంతో లబోదిబోమంటున్నారు నిర్వాహకులు. కిలో చికెన్ రూ.250 అదే కిలో మటన్ ధర 800 పైమాటే.. వైరస్ ఉన్నందున మెనూ మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని అంటున్నారు. దీని బట్టి ఒక్కో కిలోకు సుమారు రూ.500 అదనంగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా పంక్షన్లలో చికెన్‌లోనే మూడు నాలుగు రకాల ఐటెమ్స్ పెట్టి కేవలం కర్రీ వరకు మటన్ వండుతుంటారు. ఇప్పుడు మొత్తం మటన్ వండాల్సి వస్తోంది. మటన్ బిర్యానీ వంటి ఐటెం చేయించడంతో ఖర్చు పెరిగిపోతుందంటున్నారు. మరికొన్ని పంక్షన్లలో ఫిష్‌కు ప్రాధాన్యనిస్తున్నారు. దీని వల్ల కూడా ఖర్చు భారీగా పెరిగిపోయిన పరిస్థితి. ఒక కిలో ఫిష్ రూ.300 నుంచి రూ.500 వరకు ఉండడంతో ఫిష్ వంటకాలు చేయించాలన్నా అదనపు ఖర్చు అవుతోంది. బయట తప్పక తినాల్సిన పరిస్థితుల్లో ఎక్కువ శాతం మంది విజిటేరియన్ భోజనానికే ప్రాధాన్యతనిస్తారు. అయితే మాంసాహార ప్రియులు మాత్రం మటన్, ఫిష్‌లతో చేసిన ఐటెమ్స్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెబుతున్నారు. తీరా తినేశాక బిల్లు చూసి ఘొల్లుమనే పరిస్థితి ఉంటుందని చెప్పుకుంటున్నారు. ఒక పూట ఏదైనా హోటల్‌కు వెళ్లి తప్పనిసరిగ్గా తినాల్సి వచ్చినప్పుడు మటన్ స్టార్టర్ లేదా ఫిష్ స్టార్టర్ ఆర్డర్ ఇచ్చి ఆపై మటన్ లేదా, ఫిష్ బిర్యానీ అంతకీ లేదంటే మటన్, ఫిష్ కర్రీ ఆర్డర్ ఇస్తున్నారు. దీంతో రెట్టింపు ఖర్చు జేబుకు చిల్లు పెడుతోందని వాపోతున్నారు. రూ.1000 అయ్యే ఖర్చు చికెన్ ఐటెమ్‌లు తినక పోవడం వల్ల మటన్, ఫిష్ ఐటెమ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో రూ.2000 పైనే బిల్లు చెల్లించాల్సి వస్తోంది. మొత్తం మీద ముక్కలేకుండా ముద్ద దిగని మాంసాహార ప్రియులు మాత్రం అదనపు ఖర్చు వల్ల మాత్రం కాస్త ఇబ్బందులు పడుతున్నారు.



# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి.. మిస్ చేశారో మీ జీవితం ముగిసినట్లే!



మూత్రపిండాలు మన శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలుగా పరిగణించబడతాయి. ఇవి రక్తాన్ని శుద్ధి చేయడం, శరీరంలో నీటి సమతుల్యతను కాపాడడం, విసర్జన వ్యర్థాలను బయటికి పంపించడం, రక్తపోటును నియంత్రించడం వంటి అనేక ముఖ్యమైన పనులను నిర్వహిస్తాయి. అయితే, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, మూత్రపిండాలకు సంబంధించి అనేక సమస్యలు తలెత్తవచ్చు. దీని వల్ల కిడ్నీ స్టోన్స్, మూత్రపిండాల వైఫల్యం క్రానిక్ కిడ్నీ డిసీజ్ వంటి వ్యాధులు సంభవించవచ్చు. అందువల్ల, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం చాలా ముఖ్యం.తగినంత నీరు తాగడంశరీరంలో టాక్సిన్లు (విషపదార్థాలు) బయటికి వెళ్లడానికి మూత్రపిండాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. తగినంత నీరు తాగకపోతే, ఈ టాక్సిన్లు శరీరంలో పేరుకుపోయి మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తాయి. రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగడం మంచిది. ప్రత్యేకంగా వేసవిలో మరింత నీరు తీసుకోవడం అవసరం. కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పోషకాలు సమతుల్యంగా ఉండే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, గింజలు, పొట్టు ఉన్న ధాన్యాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. ఉప్పును అధికంగా తీసుకోవడం మూత్రపిండాలకు హానికరం. అధిక ఉప్పు శరీరంలో రక్తపోటును పెంచి కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, మరియు ఎక్కువ ఉప్పు, కొవ్వు కలిగిన ఆహారాలను తగ్గించాలి.షుగర్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడంమధుమేహం కిడ్నీల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా మూత్రపిండాల పనితీరును మెరుగుపరచవచ్చు. మధుమేహం ఉన్నవారు కిడ్నీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం తీసుకోవడం మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచవచ్చు. కాబట్టి, ప్రోటీన్ తీసుకోవడంలో సమతుల్యత పాటించడం ముఖ్యం. ముఖ్యంగా, కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు అధికంగా మాంసాహారం, గుడ్లు, పప్పుదినుసులు తినకుండా డాక్టర్ సలహా మేరకు ప్రోటీన్ పరిమితంగా తీసుకోవాలి.రక్తపోటును నియంత్రించడంఅధిక రక్తపోటు మూత్రపిండాల దెబ్బతినడానికి ప్రధాన కారణాలలో ఒకటి. కాబట్టి, నిత్యం రక్తపోటును గమనిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం అవసరం. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నడక, యోగా, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు కిడ్నీ ఆరోగ్యానికి మంచివి. మెరుగైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. మెడిటేషన్, యోగా, తగినంత నిద్ర, సంతోషంగా ఉండే అలవాట్లు మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతాయిమద్యం, పొగ తాగడం మానుకోవడంధూమపానం మద్యం మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి. వీటి కారణంగా మూత్రపిండాల పనితీరు మందగిస్తుంది. కాబట్టి, వీటిని పూర్తిగా మానుకోవడం ఉత్తమం.మూత్రాన్ని ఎక్కువ సేపు నిల్వ చేయడం మూత్రపిండాలకు హానికరం. దీని వల్ల మూత్రాశయంలో బాక్టీరియా పెరిగి మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్లు కలిగే అవకాశం ఉంది. కాబట్టి, మూత్రం పూడిన వెంటనే బయటికి వెళ్లడం మంచిది.డాక్టర్ సలహా తీసుకోవడంకిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, క్రమం తప్పకుండా మెడికల్ చెకప్ చేయించుకోవడం మంచిది. ముఖ్యంగా, కుటుంబంలో కిడ్నీ సమస్యలు ఉన్నవారికి దీని అవసరం ఎక్కువ. రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు చేయించడం ద్వారా మూత్రపిండాల పనితీరును పర్యవేక్షించవచ్చు.

# ఈ బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువ... జాగ్రత్త!

ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక వ్యాధి డయాబెటిస్. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న భారతదేశంలో కూడా డయాబెటిస్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, ఒత్తిడి వంటి అనేక కారణాలు చాలా మందిని డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. మన దేశంలో దాదాపు ఏడు కోట్ల మంది డయాబెటిస్ బాధితులు ఉన్నట్టు ఒక అంచనా. డయాబెటిస్ కు బ్లడ్ గ్రూప్స్ కు సంబంధం.. అధ్యయనం డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ముఖ్యంగా ఏ బ్లడ్ గ్రూప్స్ వారికి ఎక్కువగా వస్తుంది? అంటే..డయాబెటిస్ రావడానికి క్రమబద్ధమైన జీవన శైలి లేకపోవడం కారణమని ఇంతకుముందే చెప్పుకున్నాం. అయితే యూరోపియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ కు చెందిన డయాబెటాలోజియా అనే జర్నల్లో దీనిపైన నిర్వహించిన ఒక అధ్యయనం వెలుగులోకి వచ్చింది. షిర్డీ, పంచ జ్యోతిర్లింగ ఎక్స్‌ప్రెస్‌కు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే: ప్యాకేజీలో శ్రీశైలం ఈ బ్లడ్ గ్రూప్స్ వారికే డయాబెటిస్ ఎక్కువ వచ్చే అవకాశం కొన్ని రకాల బ్లడ్ గ్రూప్స్ కు టైప్ టు డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ఈ అధ్యయనంలో తేలింది. బ్లడ్ గ్రూప్ కు టైప్ టు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని నిశితంగా వెల్లడించారు. మొత్తం 80వేల మంది మహిళలను పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించారు. బ్లడ్ గ్రూపులలో ఏ, బి, ఏబి బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని తేల్చారు. ఇతర బ్లడ్ గ్రూపులకు డయాబెటిస్ చాన్స్ ఎంతంటే అయితే మిగతా బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ రాదని మాత్రం చెప్పలేదు. ఇతర బ్లడ్ గ్రూప్స్ వారికి కూడా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని కానీ ఎక్కువగా డయాబెటిస్ ముప్పు పైన పేర్కొన్న బ్లడ్ గ్రూప్స్ వారికి మాత్రమే ఉందని అధ్యయనంలో వెల్లడించారు. ముఖ్యంగా బి బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి మరీ ఎక్కువగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం ఉందన్న కిషన్ రెడ్డి। మహిళలలకు డయాబెటిస్ రిస్క్ ఎంత ఎక్కువంటే ఈ రీసెర్చ్ రిపోర్టు ప్రకారం ఈ రిస్క్ మహిళలకు 21 శాతం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 'నీ' బ్లడ్ గ్రూప్ తో కంపేర్ చేస్తే ఏ గ్రూప్ వారికి టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదం 10% ఎక్కువ అని, ఇక నీ నెగటివ్ బ్లడ్ గ్రూప్ తో పోలిస్తే బి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి రిస్క్ ఎక్కువగా ఉందని అధ్యయనం ద్వారా తెలిపారు. "వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా.. ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!" నాన్ నీ బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో డయాబెటిస్ రిస్క్ ఇక బ్లడ్ గ్రూప్ కు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయలేదు. నాన్ విల్లే బ్రాండ్ ఫ్యాక్టర్ అనే ప్రోటీన్ నాన్ నీ బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక ఇదే డయాబెటిస్ కు దారి తీసే బ్లడ్ షుగర్ లెవెల్స్ ను పెంచుతుందని అంచనా వేస్తున్నారు. అయితే బ్లడ్ గ్రూపు కూడా డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని కనుగొనేందుకు అధ్యయనం జరుగుతుంది.




# వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా.. ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!

ప్రకృతి మనకు అత్యంత శక్తివంతమైన ఔషధ గుణాలున్న ఆహార పదార్థాలను అందించింది. అందులో తేనె , వెల్లుల్లి అనేవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రోజువారి వంట్లో ఉపయోగిస్తాం. వీటిని కలిపి తింటే శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆయుర్వేదం , నేచురోపథీ ప్రకారం, ఈ రెండు పదార్థాలు శరీరాన్ని డిటాక్స్ చేయడంతో పాటు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తేనె - వెల్లుల్లి రెండు కూడా నేచురల్ యాంటీబయాటిక్స్. వెల్లుల్లిలో అలిసిన్ అనే రసాయనం ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేయగలదు తేనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. నిత్యం ఖాళీ కడుపుతో తేనె-వెల్లుల్లి తీసుకుంటే రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడుతుంది. వెల్లుల్లి రక్తాన్ని పలుచని చేయడంతో పాటు, హృదయ సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది. తేనె హెచ్చిన గుండె జబ్బులను నివారించేందుకు సహాయపడుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంతో పాటు, బీపీని కంట్రోల్ చేస్తుంది. నిత్యం తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉండటానికి సహాయపడుతుంది. ఈ రాశుల ఇళ్లల్లోకి లక్ష్మీదేవి... తలుపులు తెరిచే ఉంచాలి వృద్ధాప్యం ఆలస్యమయ్యేలా చేస్తుంది: వెల్లుల్లి పేగులలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, మంచి బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. తేనె కూడా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పేగుల్లో గల హెలికోబాక్టర్ పైలోరి) వంటి హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించే శక్తి వెల్లుల్లికి ఉంది. తేనెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ముప్పు తగ్గించి తొలుచూపులు, ముడతలు ఆలస్యంగా రావడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి శరీర కణాల్లో జరిగే ఆక్సిడేటివ్ డ్యామేజిని తగ్గిస్తుంది. కొవ్వును కరిగిస్తుంది: వెల్లుల్లి కొవ్వు కణాల శక్తిని పెంచి, వాటిని వేగంగా కరిగించేలా చేస్తుంది. తేనెలో ఉండే నేచురల్ ఎంజైములు శరీరంలోని మెటబాలిజాన్ని పెంచి, కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. తేనె, వెల్లుల్లి కలిపిన మిశ్రమాన్ని గోరువెచ్చని నీటితో తీసుకుంటే బరువు త్వరగా తగ్గుతుంది. వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడతాయి. లివర్ పనితీరును మెరుగుపరిచే శక్తి తేనెకు ఉంది. రోజుకు ఒక వెల్లుల్లి రెబ్బను తేనెతో కలిపి తింటే, శరీరంలోని హానికరమైన రసాయనాలు త్వరగా బయటకు పోతాయి. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం ఉందన్న కిషన్ రెడ్డి। ౹ానివతినిటతిజీ ౹వశ్రీబీణబీ 5 5 చర్మ ఆరోగ్యం మెరుగుపరిచే గుణం: తేనె మాయిశ్చరైజర్ లా పని చేస్తుంది, చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మారుస్తుంది. వెల్లుల్లి లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు




మొటిమలు, చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ మిశ్రమాన్ని చర్మంపై ప్యాక్‌లా వేసుకుంటే కూడా మంచి ఫలితాలు కనిపిస్తాయి. తేనె ప్రాణాయామం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంటుంది. వెల్లుల్లి గొంతు ఇన్‌ఫెక్షన్, దగ్గు, గుండెపోటు సమస్యలను తగ్గిస్తుంది. గోరువెచ్చని నీటితో తేనె, వెల్లుల్లి తీసుకుంటే ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు తగ్గుతాయి. "మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" డయాబెటిస్ నియంత్రణ: తేనె రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. వెల్లుల్లి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నియంత్రించగలదు. అయితే, తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. వెల్లుల్లి మెదడుకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, మతిమరుపును తగ్గించడానికి సహాయపడుతుంది. తేనె మెదడు నరాలను శక్తివంతం చేసి ఊహాశక్తి పెంచుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. తీసుకునే విధానం: ఉదయం ఖాళీ కడుపుతో ఒక వెల్లుల్లి రెబ్బను బాగా ముద్ద చేసి, ఒక చెంచా తేనెతో కలిపి తినాలి. దీన్ని తీసుకున్న 30 నిమిషాల తర్వాత మాత్రమే అల్పాహారం చేయాలి. మంచి ఫలితాల కోసం కనీసం 30 రోజులు కొనసాగించాలి. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

# దోమలు కొందరినే ఎందుకు కుడతాయి? కారణాలివే?



దోమలు రెండు రకాలుగా ఉంటాయి. ఆడ దోమలు, మగ దోమలు. మగ దోమలు మనుషులను కుట్టవు. వాటికి మనుషుల రక్తంతో పనిలేదు. అవి చెట్ల కాండంలోని ద్రవాలతో సరిపెట్టుకుంటాయి. అయినా వాటి అవయవ నిర్మాణం కూడా మనుషులను కుట్టటానికి అనుకూలంగా ఉండదు. ఆడదోమలు మాత్రం మనుషులను కుడతాయి. దోమలు మనుషులను ఎక్కువగా ఎందుకు కుడతాయి అంటే దోమలు ముఖ్యంగా తమ గుడ్లను ఉత్పత్తి చేయడానికి మనుషుల రక్తంలో ఉన్న కొన్ని ప్రోటీన్ లను ఉపయోగించుకుంటాయి. అందుకే ఆడ దోమలు మనుషులను కుడతాయి. అయితే చాలామంది తమను దోమలు ఎక్కువగా కుడతాయని తెగ బాధపడుతూ ఉంటారు. అసలు దోమలు కొంతమందిని ఎందుకు ఎక్కువగా కుడతాయి అంటే. విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే ఈ కారణాలతో వీరినే దోమలు ఎక్కువ కుడతాయి దోమలు మనుషుల వద్ద కార్బన్ డై ఆక్సైడ్ ను గుర్తిస్తాయి. ఎవరైతే ఎక్కువ కార్బన్ డై ఆక్సైడ్ ను వదులుతారో వారిని దోమలు కుడతాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు అధిక జీవక్రియ రేటు కలిగిన వ్యక్తులను ఎక్కువగా దోమలు కుడతాయి. అంతేకాదు దోమలు శరీర వెచ్చదనానికి ఆకర్షితులవుతాయి. శరీర ఉష్ణోగ్రత కొంచెం ఎక్కువగా ఉన్న వ్యక్తులు దోమల వల్ల ఆకర్షించబడతారు. కాబట్టి వారిని కూడా దోమలు ఎక్కువగా కుడతాయి. వీరిని దోమలు ఎక్కువగా కుట్టటం వెనుక రీజన్స్ ఇక కొన్ని పరిశోధనలు దోమలు కొన్ని బ్లడ్ గ్రూప్స్ ఉన్న వారిని ఎక్కువగా కుడతాయని వెల్లడించాయి. ఓ పాజిటివ్ ఉన్న వారిని ఇతరుల కంటే ఎక్కువగా దోమలు ఇష్టపడి కుడతాయి. అంతేకాదు బలమైన సువాసనలు దోమలను ఆకర్షిస్తాయి. ఎక్కువగా ఘాటైన పర్ఫ్యూమ్ లు, డియోడ్రెంట్ లు ఉపయోగించే వారిని దోమలు కుడతాయి. ఎలాంటి ఘాటైన వాసన వచ్చినా దోమలు వారిని కుడతాయి. దోమలకు వీరంటే అందుకే ఇష్టం ముదురు రంగు బట్టలు వేసుకున్న వారిని, ఎక్కువగా చెమట పట్టి చెమట వాసన వచ్చే వారిని దోమలు ఎక్కువగా కుడతాయి. ఇక బీర్ ఎక్కువగా తాగే వారిని కూడా దోమలు కుడతాయి. కొంతమంది వ్యక్తులు జన్యు రీత్యా కూడా దోమలకు బాగా ఇష్టమైన వారిగా ఉంటారు. అలాంటి వారు కూడా దోమకాటుకు గురవుతారు. అంతేకాదు నీటి వనరుల సమీపంలో, తేమతో కూడిన వాతావరణం లో ఉన్న వారిని కూడా దోమలు ఎక్కువగా కుడతాయి.




# గోల్డెన్ ఛాన్స్ అందుకున్న శర్వరి



నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో మరో మాస్టర్‌పీస్‌ను అందించాలని డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ప్లాన్ చేస్తున్నాడు. సినిమాను ఈ వేసవిలో సెట్స్ పైకి తీసుకెళ్లి షూటింగ్ మొదలుపెట్టి నెక్స్ట్ ఇయర్ వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని చూస్తున్నారట. . ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు శర్వరి అయితే సరిగ్గా సెట్ అవుతుందని ఆమెను ఎంపిక చేశారట చిత్ర మేకర్స్. ఇంతియాజ్ రాసుకున్న పాత్రకు శర్వరి అయితేనే సరిగ్గా సరిపోతుందని అందరూ భావిస్తున్నారట. శర్వరి గురించి ఆడియన్స్ కు ప్రత్యేక పరిచయం చేయనక్కర్లేదు. ంశర్వరి గత కొన్నేళ్లుగా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ఆమె నటించిన సినిమాల్లో వేదా, బంటీ ఔర్ బబ్లీ2 మరియు ముంజ్యా సినిమాలు బాగా గుర్తింపు తెచ్చుకున్నాయి. శర్వరి నటించిన అన్ని సినిమాల్లో ముంజ్యా సినిమా మాత్రమే బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ ను వసూలు చేయడంతో పాటూ విమర్శకుల ప్రశంసలను కూడా అందుకుంది. అయినప్పటికీ శర్వరి నుంచి ఇప్పటివరకు అద్భుతమైన నటన ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూడలేదు. అయితే ఇంతియాజ్ అలీ ఎప్పుడూ తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ దృష్టి పెడతాడు. ఆయన గత సినిమాలు తమాషా, హైవే, జబ్ వి మెట్, లవ్ ఆజ్ కల్ లో హీరోయిన్ పాత్ర బాగా హైలైట్ అయిన విషయం తెలిసిందే. అలాంటి డైరెక్టర్ తో కలిసి పని చేయాల్సి రావడం నిజంగా శర్వరికి చాలా మంచి అవకాశం. అమ్మడు తన నటనను మొత్తం ఈ సినిమాలో చూపించే అవకాశం వచ్చిందంటే గోల్డెన్ ఛాన్స్ అనే చెప్పాలి. మరి ఇంతియాజ్ అలీ చేస్తున్న ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీని ఆడియన్స్ ఎంత మేరకు మెచ్చుకుంటారో చూడాలి.




# 'ఫౌజీ'లో ప్రభాస్ లుక్... కొంచెం ఇష్టం, కొంచెం కష్టం!

ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సమ్మర్‌లోనే సినిమాను విడుదల చేయాలని దర్శకుడు మారుతి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఈ సినిమా వార్తల్లో ఉంది. ఎట్టకేలకు షూటింగ్ ముగింపు దశకు చేరిందని సమాచారం అందుతోంది. మరోవైపు ప్రభాస్ 'ఫౌజీ' సినిమాలో నటిస్తున్నాడు. సీతారామం చిత్ర దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఫౌజీ నుంచి అధికారికంగా ఫస్ట్ లుక్ రాలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో అనుపమ్ ఖేర్ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటన చేసిన సమయంలో ప్రభాస్ లుక్ రివీల్ అయ్యింది.అనుపమ్ ఖేర్‌తో కలిసి దర్శకుడు హను రాఘవపూడి, హీరో ప్రభాస్‌లు కెమెరాకు ఫోజ్ ఇచ్చి ఆ ఫోటోను షేర్ చేశారు. ఫౌజీ సినిమాలో అనుపమ్ ఖేర్ ఎంట్రీతో అంచనాలు మరింతగా పెరగడం ఖాయం. బాలీవుడ్‌లోనూ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవుతుందనే నమ్మకం వ్యక్తం అవుతుంది. ఇలాంటి సమయంలో ప్రభాస్ లుక్ గురించి భిన్న స్పందన వస్తోంది. కొందరు ప్రభాస్‌ను మునుపటి అవతారంలో చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ మధ్య కాలంలో ప్రభాస్ ను ఇంత క్లాస్ లుక్‌లో చూడలేదని, కచ్చితంగా ఫౌజీలో ఆయన నటన, లుక్ హైలైట్‌గా నిలుస్తాయనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నార మరికొందరు మాత్రం ప్రభాస్ లుక్ విషయంలో పెదవి విరుస్తున్నారు. ఫోటోలో ప్రభాస్ కాస్త బరువు పెరిగినట్లు కనిపిస్తున్నారు. ఆయన కల్కి సినిమాలో కాస్త సన్నగా కనిపించాడు. అలాగే రాజాసాబ్‌లోనూ సన్నగా కనిపించబోతున్నాడు. కానీ ఫౌజీలో మాత్రం ఇలా లావుగా ఎందుకు కనిపించబోతున్నాడు అంటూ ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ గా ప్రభాస్‌ను దర్శకుడు హను రాఘవపూడి చూపించబోతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ లుక్ విషయంలో మరింత స్పష్టత ఇవ్వాలని, త్వరలోనే అధికారికంగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' సినిమాలో ప్రభాస్‌కి జోడీగా సోషల్ మీడియా సెలబ్రెటీ ఇమాన్వీ నటిస్తోంది. ఆమెకు ఇదే మొదటి సినిమా అనే విషయం తెల్సిందే. ప్రభాస్‌కి జోడీగా ఇమాన్వీ నటించబోతున్న నేపథ్యంలో అంచనాలు మరింతగా పెరిగాయి. సినిమా పూజా కార్యక్రమాల్లో ఇమాన్వీ, ప్రభాస్‌ను జోడీగా చూశాం. ఆ సమయంలోనే ఇద్దరి జోడీకి మంచి క్రేజ్ దక్కింది. ప్రభాస్ ఈ రెండు సినిమాలు మాత్రమే కాకుండా ఈ ఏడాది చివరి వరకు 'స్పిరిట్' సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. మరో వైపు సలార్, కల్కి సీక్వెల్ సినిమాల షూటింగ్‌లు ప్రారంభం కావాల్సి ఉన్నాయి.

# అల్లు అర్జున్– త్రివిక్రమ్ మూవీ లేటెస్ట్ అప్డేట్





పుష్ప సినిమాతో తన క్రేజ్ ను నేషనల్ లెవెల్ లో పెంచుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 తో దాన్ని ఇంటర్నేషనల్ లెవెల్ కు తీసుకెళ్లాడు. పుష్ప ఫ్రాంచైజ్ సినిమాలతో బన్నీ మార్కెట్, ఫాలోయింగ్ చాలా బాగా పెరిగింది. సౌత్, నార్త్ అని తేడా లేకుండా వరల్డ్ వైడ్ గా పుష్ప రాజ్ తన సత్తా చాటాడు. పుష్ప2 సినిమా రూ.1800 కోట్లు వసూలు చేసి ఎన్నో రికార్డులను సృష్టించింది. దీంతో బన్నీ తర్వాత ఎవరితో చేస్తాడా అనే ఆసక్తి అందరికీ పెరిగిపోయింది. పుష్ప2 రిలీజ్ కు ముందు బన్నీ పుష్ప3 చేస్తాడన్నారు కానీ అది ఇప్పట్లో సెట్స్ పైకి వెళ్లదని తేలిపోయింది. ఈ నేపథ్యంలో బన్నీ తర్వాత చేయబోయే డైరెక్టర్ల లిస్టులో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ పేరుతో పాటూ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ పేరు వినిపిస్తుంది బన్నీ– త్రివిక్రమ్ కాంబినేషన్ లో సినిమా రానున్నట్టు మేకర్స్ ఎప్పుడో అనౌన్స్ చేశారు. కానీ సడెన్ గా అట్లీ లైన్ లోకి రావడం, అట్లీ చెప్పిన కథ బన్నీకి సంతృప్తిని ఇవ్వకపోవడంతో ఆ కథను అట్లీ వేరే హీరోతో చేయాలనుకోవడం, మళ్లీ రీసెంట్ గా అట్లీ బన్నీకి కథ చెప్పాడని వార్తలు రావడంతో బన్నీ తర్వాతి సినిమాను ఎవరితో చేయనున్నాడనేది అయోమయంగా మారింది. అయితే అల్లు అర్జున్ తన తర్వాతి సినిమాను త్రివిక్రమ్ తోనే చేస్తున్నాడని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, రీసెంట్ గానే త్రివిక్రమ్, అల్లు అర్జున్ ను కలిసి సినిమాకు సంబంధించిన ఫుల్ నెరేషన్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మైథలాజికల్ పీరియడ్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో బన్నీ నెవర్ బిఫోర్ లుక్ లో కనిపిస్తాడని చెప్తున్నారు. హారికా హాసినీ క్రియేషన్స్ బ్యానర్ లో సూర్యదేవర రాధాకృష్ణ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించనున్నాడు. జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో బ్లాక్ బస్టర్ల తర్వాత బన్నీ– త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అందరికీ ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.






# సలార్ 2 మరింత లేట్..!

రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలైతే కమిట్ అవుతున్నాడు కానీ వాటికి సంబంధించిన షూటింగ్స్ మాత్రం లేట్ అవుతూ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఇప్పటికే సెట్స్ మీదకు వెళ్లి రెండేళ్లు అవుతుంది. ఆ సినిమా అసలైతే ఏప్రిల్ లో రిలీజ్ అనుకున్నా ఇప్పుడు ఆ డేట్ కష్టమే అని తెలుస్తుంది. ఇక మరోపక్క హను రాఘవపూడితో ఫౌజీ సినిమా కూడా సెట్స్ మీద ఉంది. రాజా సాబ్ చివరి దశకు చేరుకోగా ఫౌజీ సినిమాను కూడా శరవేగంగా షూట్ చేస్తున్నాడు ప్రభాస్. ఇక నెక్స్ట్ ప్రభాస్ సందీప్ వంగ డైరెక్షన్ లో చేయబోతున్న స్పిరిట్ సినిమాను కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది. దీనితో పాటు కల్కి 2 కూడా చేయాల్సి ఉంది. ఐతే స్పిరిట్ సినిమా ఈ ఇయర్ ఎండింగ్ లో మొదలై నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ వరకు షూట్ జరుగుతుంది. మధ్యలో కల్కి 2 ని మొదలు పెట్టి దాన్ని పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఐతే ప్రభాస్ సినిమాల లిస్ట్ లో ఇంకా సలార్ 2 కూడా ఉంది. సలార్ 2 సినిమా ను ప్రశాంత్ నీల్ సలార్ 1 కన్నా భారీగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు.ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. తారక్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. ఐతే ఈ సినిమా ఎలా లేదన్నా కూడా రెండేళ్లు పట్టే ఛాన్స్ ఉంది. సో సలార్ 2 కన్నా ముందు ఎన్టీఆర్ సినిమా చేస్తాడు. ఐతే తారక్ సినిమా కూడా రెండు భాగాలు చేసే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 సినిమా 2028 లోనే సెట్స్ మీదకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రభాస్ దిల్ రాజు తో ఒక సినిమా ప్లానింగ్ లో ఉన్నాడు. ఐతే ఆ సినిమా కూడా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో ఉంటుందన్న టాక్ వినిపిస్తుంది. సో ఐదారేళ్ల దాకా ప్రభాస్ కొత్త సినిమా కమిట్ అయ్యే ఛాన్స్ లేకుండా ఫుల్ బిజీ అయ్యాడని చెప్పొచ్చు. రాబోయే సినిమాలన్నీ కూడా నెక్స్ట్ లెవెల్ అనిపించేలా ఉన్నాయి. ఐతే ఈ సినిమాలన్నీ కూడా రెబల్ ఫ్యాన్స్ అందరికీ కూడా ఫుల్ మాస్ ఫీస్ట్ అందిస్తాయని చెప్పొచ్చు. ప్రభాస్ సినిమాల లైనప్ చూసి ఫ్యాన్స్ కి సూపర్ కిక్ వస్తుంది. లెక్క తప్పకుండా పాన్ ఇండియా రేంజ్ లో తన ఫాం కొనసాగించాలని చూస్తున్నాడు ప్రభాస్.



## దొంగల ఆటకట్టించేందుకు ...
## ఆధునిక సాంకేతికతతో పోలీసింగ్
## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



కర్నూలు(విజయ సారథి):విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత.? నేర నివారణే పోలీ సుల ప్రథమ కర్తవ్యం.? నే ం స్తు లం , అనుమానితుల వే లిముద్రలను వేగంగా ఖచ్చితత్వంగా సేకరిస్తాం. ? డిజిటల్ వేలిముద్రలతో నిందితులను సులభంగా కనిపెట్టేస్తాం. సీఐడీలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరో విభాగం నుండి వచ్చిన 5 ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్స్ ను, 8 మొబైల్ సెక్యూరిటి చెక్ డివైజ్ పరికరాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ కర్నూలు జిల్లా

# ప్రజల భద్రతకు భరోసా....

ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు పరిశీలించారు. ఈ సంధర్భంగా పలు పోలీసు స్టేషన్ పోలీసు అధికారులకు , సిబ్బందికి వాటి వినియోగం పై ఫింగర్ ప్రింట్ పోలీసు అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. ఈ పరికరాల వినియోగం పై అవగాహన కల్పించి అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ...గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు దొంగల ఆటకట్టించేందుకు , నేరాల కట్టడికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు.ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులు వినియోగించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం తో నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వం సేకరిస్తామన్నారు. డిజిటల్ గా వేలిముద్రలను భద్రత పరుస్తామన్నారు. .విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో, పగటి వేళల్లో జాతరలు, ఉత్సవాలు, బందోబస్తులలో , అనుమానిత ప్రాంతాలలో, గస్తీ విధులలో అనుమానితులను ఆరా తీసి , నేరస్తుల ను గుర్తించేందుకు ఈ సాంకేతికతను వినియోగిస్తారన్నారు. నేర పరిశోధనకు అనువుగా లైవ్‌స్కానర్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇది వరకే దొంగతనాలకు పాల్పడిన వారి నేరాల వివరాలు, ఫోటోలు, వేలి ముద్రలు ఇప్పటికే సాఫ్ట్ వేర్‌లో పొందుపర్చారన్నారు. వీరు భవిష్యత్తులో ఎక్కడైనా ఎలాంటి నేరానికి పాల్పడినా వేలిముద్రల సాయంతో వెంటనే దొరికిపోయే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా నేరం జరగగానే కొత్తగా పట్టుబడిన నేరస్థుల వివరాలను, అక్కడ సేకరించిన వేలిముద్రలను ఎప్పటికప్పుడు సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేస్తారన్నారు . ప్రస్తుతం వేల మంది వేలిముద్రల్లో నిందితుల వేలిముద్రలను సరిపోల్చుకోవడం నిముషాల వ్యవధిలోనే పూర్తవుతోందన్నారు. అనుమానితులను ఆరా తీయడంలో , విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులల్లో నేరస్తులు కొత్త పద్ధతుల్లో చోరీలకు పాల్పడుతున్నారన్నారు. నేరాల కట్టడికి ఆధునిక సాంకేతిక విధానం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. నేర నియంత్రణ పై పటిష్ట నిఘా ఉంచి, ప్రజల భద్రతకు భరోస్తా కల్పిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజో మూర్తి, ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, పత్తికొండ సిఐ జయన్న, ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు, ఆలూరు సిఐ వెంకటాచలపతి ఉన్నారు.

## రామకృష్ణాపురం గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన.



కాకినాడ(విజయ సారథి): జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, పెద్దాపురండివిజనల్ పంచాయతీ అధికారిబాలామణి కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం గ్రామపంచాయతీ నందు జరుగుచున్న స్వామిత్వ సర్వే తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మరియు చెత్తసంపద తయారీ కేంద్రం సందర్శించి కొన్ని సూచనలు జారీ చేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి యన్.సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సతీష్ తదితర సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




గత వారం రోజులుగా ఉద్యమం చేపట్టినామో కాంగ్రెస్ ఆస్తులు కాపాడడానికి ఆ ఉద్యమంలో వేము విజయం సాధించామని గర్వంగా చెప్పుకుంటున్నామని ఎవరికీ తెలియకుండా డిసిసి అధ్యక్షులు తన సొంత మనుషులతో సొసైటీని ఏర్పాటు చేసుకోవడం పార్టీ వ్యతిరేకమైన చర్యగా అనుమానాస్పదంగా ఉందని దీనిలో కుట్ర దాగి ఉందని కమిటీ నిర్ణయించిందని సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు నివేదికను ఆధారం చేసుకుని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి కమిటీ రిపోర్టును బట్టి చర్యలు తీసుకుందని మిమ్మల్ని తొలగించడమైనది తెలియజేశారు. ఏఐసిసి నిర్ణయం తీసుకుండే వరకు డిసిసిగా అర్హులు కాదని షర్మిల రెడ్డి ఆదేశాలు జారీ చేశారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు జిలాని భాష తెలియజేశారు. ఇలాంటి చర్యలు బాధాకరమైన విషయమని భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలకు పూనుకోరని కఠినమైన చర్యలు ఉంటేనే సాహసం చేయరని ఇతరులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని. షర్మిలా రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అందుకే ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందని త్వరలో కొత్త అధ్యక్షులను నియమిస్తారని అంతవరకు తనను చూసుకోమన్నారని జిలాని భాష తెలియజేశారు.అనంతరం మాజీ డిసిసి అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ గత వారంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని కానీ ఆ విషయం ఈరోజు నిరూపణ అయిందని షర్మిలమ్మ కమిటీ వేయడం రుద్రరాజు కమిటీ చైర్మన్ గా రావడం పార్టీ ఆస్తులకు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోకూడదని ఒక పీసీసీ, ఏఐసీసీ వారికి తెలియకుండా ఇలా చేయడం బాధాకరం అని విచారణ కమిటీ చైర్మన్ రుద్రరాజు రిపోర్ట్ ఇవ్వడం జరిగిందని దాని ఆధారంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ వెంటనే పదవి నుంచి మురళీకృష్ణ ని తొలగించారని బాబురావు తెలియజేశారు. మాకు ఎవరి మీద శత్రుత్వం లేదని మేమంతా కాంగ్రెస్ కుటుంబం అని కుటుంబంలో తప్పులు జరుగుతుంటాయని తప్పు చేశారని ప్రశ్నించామని దానికి అనుగుణంగా రిపోర్టు రావడం జరిగిందని వారు శత్రువులు కాదని మేము వారికి శత్రువులం కాదని కేవలం ఈ కేవైసీ కోసం చేసామన్నారని, కూర్చొని మాట్లాడితే సరిపోతుందని. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతా మనసులో ఇలాంటి దురుద్దేశం లేదని చేతులు కలిసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అంతేతప్ప వేరే ఉద్దేశం లేదని మిత్రులారా ఏమి విషయాలు మనుషులు పెట్టుకోకుండా అధిష్టానం నిర్ణయాన్ని తూచా తప్పకుండా కలిసి పనిచేద్దామని బాబురావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు అనంతరత్నం మాదిగ, ఖాద్రి బాషా మొదలగువారు పాల్గొన్నారు.

## పేదవాడి సోంతింటి కళ నేరవేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుంది

మంత్రాలయం(విజయ సారథి):పేదవాడి సోంతింటి కళ నేరవేర్చిన ఘనత మాజీ సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని మంత్రాలయం నియోజకవర్గ వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మిగన వారు రహదారి లో ఉన్న జగనన్న కాలనీలో వెంకటేశ్వరమ్మ, హానుమప్ప కు గత ప్రభుత్వం లో స్థలం కేటాయించగా ఇల్లు కూడా మంజూరు అయింది. నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. అదే విధంగా వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్న గారు, మాజీ ఎంపీపీ జి. రాజేశ్వరి వదినమ్మ గారు,



మండల నాయకులు కాంత రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, జిమ్మి, మల్లి, వీరేష్ లు హాజరయ్యారు. హాజరైన పలువురికి హానుమప్ప దంపతులు పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. సాయంత్రం శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి ముఖ్య అతిథిగా హాజరై హానుమప్ప దంపతులను ఆశీర్వాదించారు.

## మంత్రాలయంలో విచ్చలవిడిగా హోమ్ స్టే నిర్వహణలు.

### .మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా హోమ్ స్టేలు..
### చోద్యం చూస్తున్న అధికారులు



మంత్రాలయం(విజయ సారథి):శ్రీ రాఘవేంద్ర స్వామి కొలువైన మంత్రాలయంలో కొత్త దందా మొదలైంది. మంత్రాలయానికి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శ నానికి తరలి వస్తుంటారు. భక్తుల కోసం మఠానికి సంబంధించిన అనేక వసతి సముదాయాలు, ప్రైవేట్ లాడ్జిలు చాలా ఉన్నాయి. అయితే భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో వసతి సముదాయాల కొరత ఏర్పడుతూ ఉంది. దీంతో ప్రైవేట్ లాడ్జిల నిర్వాహకులు ఒక్కో రూముకు 5000 నుంచి 10000 రూపాయలు వరకు భక్తులకు అద్దెకు ఇచ్చి వసూలు చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన పట్టణంలోని కొందరు ఇళ్ల యజమానులు మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా హోమ్ స్టేలు నిర్వహిస్తున్నారు. ఏళ్ల తరబడి వారి ఇళ్లల్లో బాడుగకు ఉంటున్న వారిని నిర్ధాక్షణ్యంగా ఖాళీ చేయించి లాభాపేక్షతో భక్తులకు హోం స్టే పేరిట ఇళ్ళు అద్దెకు ఇస్తున్నారు. దీంతో సొంత ఇల్లు లేనివారు లబోదిబోమంటున్నారు. హోమ్ స్టే నిర్వహణ కోసం మునిసిపల్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని, పోలీసు శాఖ వారి నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ ఉండాలని, ముఖ్యంగా ఏపీ టూరిజం శాఖలో అప్లై చేసుకోవాలని, వివిధ రకాల డాక్యుమెంట్లు పొందుపరచాలని ఏపీ టూరిజం శాఖ యొక్క గైడ్లైన్స్ చెబ ుతూ ఉంది. కానీ ఇవేవీ పట్టించుకోని కొందరు విచ్చలవిడిగా హోమ్ స్టేలు నిర్వహి ాస్తు న్నారు. ఇంత తతంగం జరుగ ుతున్నా కూడా స్థానిక పంచాయతీ అధికారులు, పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు న్నారని ప్రధాన ఆరోపణ. ప్రభుత్వం తమకు ఇళ్లు మంజూరు చేస్తే మేము కూడా మా సొంత ఇంట్లోనే ఉండే వాళ్ళమని ఈ పరిస్థితి తమకు ఎందుకని పేద ప్రజలు వాపోతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని ప్రజలు చర్చించుక ుంటున్నారు.

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందించిన జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి...

నంద్యాల న్యూస్ :- నంద్యాల పట్టణం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న క్రీడాకారులు కిరణ్, మల్లికార్జున, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానాన్ని పొంది సిల్వర్ మెడల్ ప్రశంస పత్రాలు సాధించినటువంటి నంద్యాల జిల్లా క్రీడాకారులను జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాబు అభినందించారు, నంద్యాల




జిల్లా బాల్ బ్యాట్మెంటల్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉందని క్రీడలతోనే మెరుగైన ఆరోగ్యం తోపాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు తగిన సూచనలు ఇచ్చి నంద్యాల జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి క్రీడాకారులను అభినందించారు

## ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప(విజయ సారథి):జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప నగర కమిషనర్ మనోజ్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం.. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి మార్చి 1వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి 12 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 64 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రయివేటు కళాశాలలను సెన్సిటీవ్ కేంద్రాలుగా గుర్తించి.. ఆయా కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రారంభానికి అర్ధ గంట ముందు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండేలా ఉదయం 6 నుండి 8 గంటల మధ్యలో బస్సులను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఆ సమయాల్లో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడే అవకాశాలు ఎక్కడా లేకుండా జాగ్రత్త వహించాలని, ఈ విషయంలో కళాశాలల యాజమాన్యం, సిబ్బంది అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ఏ చిన్నపాటి పొరపాట్లు జరిగినా.. సంబంధిత బాద్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులకు, అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకుని ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆర్.ఐ.ఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. ఈ పరీక్షల కోసం 3 ఫ్లైయింగ్, 5 పెయిర్ల సిట్టింగ్ స్క్వాడ్లను, 64 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 64 మంది డిపార్టుమెంటల్ అధికారులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా.. ముందస్తు చర్యల్లో భాగంగా పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను పూర్తిగా మూసి వేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పరీక్షల నిర్వహణకు రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారం ఎంతైనా అవసరం అని, అందుకోసం సంబందిత శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు.సమావేశంలో విద్యాశాఖ, పోలీస్, ఏపీఎస్ ఆర్.టి.సి, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో విచ్చలవిడిగా హోమ్ స్టే నిర్వహణలు.

### .మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా హోమ్ స్టేలు..
### చోద్యం చూస్తున్న అధికారులు.

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం: శ్రీ రాఘవేంద్ర స్వామి కొలువైన మంత్రాలయంలో కొత్త దందా మొదలైంది. మంత్రాలయానికి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి తరలి వస్తుంటారు. భక్తుల కోసం మఠానికి సంబంధించిన అనేక వసతి సముదాయాలు, ప్రైవేట్ లాడ్జిలు చాలా ఉన్నాయి. అయితే భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో వసతి సముదాయాల కొరత ఏర్పడుతూ ఉంది. దీంతో ప్రైవేట్ లాడ్జిల నిర్వాహకులు ఒక్కో రూముకు 5000 నుంచి 10000 రూపాయలు వరకు భక్తులకు అద్దెకు ఇచ్చి వసూలు చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన పట్టణంలోని కొందరు ఇళ్ల యజమానులు మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా హోమ్ స్టేలు నిర్వహిస్తున్నారు.

ఏళ్ల తరబడి వారి ఇళ్లల్లో బాడుగకు ఉంటున్న వారిని నిర్ధాక్షణ్యంగా ఖాళీ చేయించి లాభాపేక్షతో భక్తులకు హోం స్టే పేరిట ఇళ్ళు అద్దెకు ఇస్తున్నారు. దీంతో సొంత ఇల్లు లేనివారు లబోదిబోమంటున్నారు. హోమ్ స్టే నిర్వహణ కోసం మునిసిపల్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని, పోలీసు శాఖ వారి నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ ఉండాలని, ముఖ్యంగా ఏపీ టూరిజం శాఖలో అప్లై చేసుకోవాలని, వివిధ రకాల డాక్యుమెంట్లు పొందుపరచాలని ఏపీ టూరిజం శాఖ యొక్క గైడ్లైన్స్ చెబుతూ ఉంది. కానీ ఇవేవీ పట్టించుకోని కొందరు విచ్చలవిడిగా హోమ్ స్టేలు నిర్వహిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా కూడా స్థానిక పంచాయతీ అధికారులు, పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రధాన ఆరోపణ. ప్రభుత్వం తమకు ఇళ్లు మంజూరు చేస్తే మేము కూడా మా సొంత ఇంట్లోనే ఉండే వాళ్ళమని ఈ పరిస్థితి తమకు ఎందుకని పేద ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పాఠశాల విద్యార్థుల ఉచిత కంటి అద్దాల పంపిణీ



అనంతపురం(విజయ సారథి):గార్లదిన్నె మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన "పాఠశాల విద్యార్థుల ఉచిత కంటి అద్దాల పంపిణీ" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ఫ వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్. కార్యక్రమంలో పాల్గొన్న సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్., జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఎంపిపి వెంకటనారాయణ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఎంపిటిసి రామ్మోహన్ రెడ్డి, విద్యార్థినీవిద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు.

## దళిత జన భాంధవుడు దామోదరం సంజీవయ్య మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు




కర్నూలు(విజయ సారథి):దళిత జన బాంధవుడు శ్రీ దామోదరం సంజీవయ్య గారని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్య గారి 104 వ జయంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. శ్రీ దామోదరం సంజీవయ్య నలుగురు ప్రధానమంత్రుల క్యాబినెట్లో మంత్రిగాను, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాను, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు అలంకరించారని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాడని ఆయన నీతి నిజాయితీకి కట్టుబడి పని చేశారని ఆయన ఎలాంటి ఆస్తులు సంపాదించలేదని అలాంటి మహోన్నత వ్యక్తి కర్నూలు జిల్లాలో పుట్టడం మనందరికీ గర్వకారణమని సుధాకర్ బాబు కొనియాడారు. ముందుగా శ్రీ దామోదరం సంజీవయ్య గారి 104 వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం ముందుగల శ్రీ దామోదరం సంజీవయ్యగారి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, కెకేసి చైర్మన్ యజాజ్ అహ్మద్, మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏవి సుజాత కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, జి వెంకటస్వామి, షేక్ మాలిక్ భాష అబ్దుల్ హై, ప్రతాప్, జయ కుమార్, డబ్ల్యూ సత్యరాజు మొదలగువారు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందవద్దు..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ..బర్డ్ ఫ్లూ వ్యాధి నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం... మంత్రి టి.జి భరత్**

కర్నూలు(విజయ సారథి):బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజలు ఆందోళన చెందొద్దని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాపించిన విషయం తెలిసిన వెంటనే మంత్రి టి.జి భరత్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. బర్డ్ ఫ్లూతో చనిపోయిన వాటిని సక్రమంగా పూడ్చిపెట్టాలన్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని మంత్రి చెప్పారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. ఇక ప్రజలు సైతం బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.



# దామోదర సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

**పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య**

**దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**




నంద్యాల(విజయ సారథి):పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్ బాబు, కాసన్న, రమేష్ నాయక్, బాల నాగన్న, మురళి దళిత సంఘాల నాయకులు కొమ్ము పాలెం శ్రీనివాస్, సతీష్ కుమార్, దండు వీరయ్య, చిటికెల సలోమి, సఫాయి కర్మచార కమిటీ సభ్యులు చెన్నమ్మ, మహేశ్వరమ్మ, రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు. కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆరోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని కలెక్టర్ వివరించారు. కార్మిక శాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. నీతి, నిజాయితీ, స్వశక్తితో ఉన్నత పదవులను అధిరోహించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ప్రజల్లో నిలిచారన్నారు దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉండి దేశ భవిష్యత్తు కోసం కీలకపాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో సేకరించిన భూములు పేద రైతుల సాగు కోసం మాత్రమే ఇచ్చామని క్రయవిక్రయాలు జరుపుకునేందుకు అవకాశం లేదని ఈ విషయం ప్రజల్లోకి వెళ్లే చూడాలని సంఘాల నాయకులను కలెక్టర్ కోరారు. కుల ధృవీకరణ రద్దు అంశంపై చట్ట పరంగా అనేక చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య గురించి అనే విషయాలు వెల్లడించి భావితరానికి గుర్తు చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాలను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను వివరించారు

## మినీ లారీ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత అవగాహన సదస్సు:ఆర్టీవో భరత్ చవాన్

కర్నూలు(విజయ సారథి):కర్నూలు నగరం కోడుమూరు రోడ్ లోని మినీ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవీంద్ర కుమార్, ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా 6 చక్రాల లారీ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, మినీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మాండం గౌడ్ హాజరయ్యాడు, అనంతరం ఆర్టీవో భరత్ చావన్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగారహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై లారీ మరియు మినీ లారీ వాహనాదారులకు, డ్రైవర్ల కు సూచనలను తెలియజేశారు. లారీ యజమానులకు డ్రైవర్లకు మరియు ఇతర వాహనాదారులకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ, లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమానికి హెల్మెట్ ధరించి వచ్చిన వారికి ఆర్టీవో బహుమతులు ఇచ్చారు. డ్రైవర్ అనే పదానికి అర్థాన్ని వివరిస్తూ డి, అంటే డిస్ప్లిన్ ( క్రమశిక్షణ ) ఆర్ అంటే రెస్పెక్ట్ ( గౌరవం ) ఐ అంటే ఇంటలిజెంట్, (తెలివైన ) వి అంటే విజన్ ( దృష్టి ) ఈ అంటే ఎఫిషియన్సీ ( సమర్థత ) ఆర్ అంటే రెస్పాన్సిబిలిటీ ( బాధ్యత ) అని డ్రైవర్ పదానికి చక్కగా వివరించారు. ప్రమాదాలపై నూతనంగా క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఆర్టీవో తెలిపారు. డ్రైవర్లు భార్యా పిల్లలన్ని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని కుటుంబాన్ని గుర్తు చేసుకుంటూ వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు, ముఖ్యంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు, మద్యం సేవించినప్పుడు డ్రైవర్లు వాహనం ఎక్కకూడదని డ్రైవర్లకు ఆర్టీవో తెలియజేశారు. భారీ వాహనాలను డ్రైవర్లు హైవే రోడ్డుపై నిలపరాదని తెలిపారు. భారీ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే నిలుపుకోవాలని ఆయన అన్నారు. హైవేపై భారీ వాహనాల వెనుక వస్తున్న చిన్న వాహనాదారులు ఆరన్ కొట్టినప్పుడు వారికి సైడ్ ఇవ్వాలని డ్రైవర్లకు తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ నాగరాజ నాయక్ మాట్లాడుతూ ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 2023, 24 లోనే 18, వేల మందికి యాక్సిడెంట్ జరిగాయి, చాలామంది ఆక్సిడెంట్ బారినపడ్డారు దీంట్లో 8 వేల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కర్నూలు జిల్లాలోనే 20, వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కర్నూలు జిల్లాలో మూడు రకాల రోడ్లు ఉంటాయి అవి ఏమిటంటే నేషనల్ హైవే స్టేట్ హైవే గ్రామీణ రోడ్లు ఉంటాయి, ఆక్సిడెంట్ అంటే ఒకటి రోడ్డు రెండు వాహనము మూడు మనుషులు, యాక్సిడెంట్ డ్రైవర్ పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం రేష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు.

వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహంలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. అనంతరం వాహనదారులు మరియు డ్రైవర్లతో రహదారి భద్రత 0నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మినీ లారీ మరియు సిక్స్ వీలర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, బ్రహ్మండగౌడ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్,, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ చలపతి మరియు హోంగార్డులు, లారీ అసోసియేషన్ నాయకులు లారీ యజమానులు, మరియు లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జిల్లాకు "నీతీ ఆయోగ్" అత్యుత్తమ పురస్కారం

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 3 కోట్ల కేటాయింపు**

కడప(విజయ సారథి):ఆకాంక్షిత జిల్లాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారంతో రూ. 3 కోట్లను కేటాయించిందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం తెలిపారు.ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో.. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను.. శుక్రవారం జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించగా... అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా



పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం.జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల ఈ పురస్కారం జిల్లాను వరించింది. కాగా.. ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ, జిల్లా పరిపాలన యంత్రాంగం నిబద్ధత.. ఈ ప్రతిభా పురస్కారానికి ప్రధాన తార్కాణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వంటి ఫలితాల కారణంగానే ఈ విజయం సాధ్యమైంది.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి నాయకత్వంలో జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి.. మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వం నీతీ ఆయోగ్ ద్వారా ప్రకటించిన రూ. 3 కోట్ల కేటాయింపును జిల్లాలోని యువతకు ఉపాధి కల్పన, యువ పారిశ్రామిక వేత్తల (స్టార్టప్) లను, వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, స్థిరమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి సద్వినియోగం చేయడం జరుగుతుంది. జిల్లా ఆర్థిక ప్రగతిలో.. నీతీఆయోగ్ అవార్డు ఒక మైలురాయిగా, ప్రేరణగా గుర్తింపు నిచ్చింది. రానున్న రోజుల్లో జిల్లాలో సామాజిక, ఆర్థిక పురోభివృద్ధిని సాధించడానికి జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేసేందుకు జిల్లాను సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి వైపు పురోగమనంలో ముందుకెళ్లడానికి తోడ్పడనుంది.

## నిజాయితీ, నిరాడంబరత్వనీ, విలువలకు మారుపేరైన మహనీయుడు శ్రీ దామోదరం సంజీవయ్య గారు

**.శ్రీ దామోదరం సంజీవయ్య గారి 105 వ జయంతి .**

**నివాళులర్పించిన ... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

కర్నూలు(విజయ సారథి):నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన మహనీయుడు శ్రీ దామోదరం సంజీవయ్య గారు అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహనీయుడి చిత్రపటానికి జిల్లా ఎస్పీ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. దామోదరం సంజీవయ్య గారి జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువుతోపాటు సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను స్థాపించారన్నారు.ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com